# ఎపి హజ్ బులెటిన్

తెలుగు, ఉర్దూ భాషల్లో ప్రచురితం

సంపుటి 1 సంచిక 4

మే - 2017

షాబాన్, హిజ్రీ 1438



చీఫ్ ఎడిటర్

మహమ్మద్ లియాఖత్ అలీ

ఎడిటర్

డా.ఫజల్

ఎడిటోరియల్ బోర్డు

ముఫ్తి ముహమ్మద్ ఫారూక్ అల్ ఖాసిమీ

మౌలానా ముహమ్మద్ ఇల్యాస్

ముఫ్తి కె.ముహమ్మద్ రఫీ

హజ్ కమిటీ సభ్యులు

మోమిన్ అహ్మద్ హుస్సేన్ ఛైర్మన్

ముహమ్మద్ అహ్మద్ షరీఫ్ ఎమ్మెల్సీ

ముహమ్మద్ ఇక్బాల్ ఐపిఎస్

షేక్ మస్తాన్ షరీఫ్ జడ్పీటీసీ

టి.మహబూబ్‌సాబ్ ఎంపీపీ

షేక్ అక్బర్ సాహెబ్, వైఎస్.ఎంపిపీ

అబ్దుల్ చినరెహ్మాన్

హాజీ షేక్ హుసన్ బాషా

సయ్యద్ షా మఖ్దూమ్ బుఖారి

కె.ఎం.డి.ఉస్మాన్



సంవత్సర చందా 85/-

విడిప్రతి వెల: 15/-

ప్రచురణ

**ఎపి స్టేట్ హజ్ కమిటీ**

మసీదు వీధి, లబ్బీపేట్, విజయవాడ

టోల్‌ఫ్రీ నెం: 18004257873


# ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| హజ్ యాత్ర విశిష్టత | 3 |
| తవ్వాఫ్ ప్రయోజనాలు | 6 |
| హజ్ యాత్రికులకు సూచనలు | 7 |
| అయతుల్ కుర్సీ | 9 |
| ప్రవక్త(స) అరాఫాత్‌లో చేసిన ప్రసంగం | 12 |
| నమాజు చేస్తే లాభాలు | 14 |
| 2017 హజ్‌యాత్ర సమాచారం | 15 |
| తెలుసుకోవాల్సిన అరబీ పదాలు | 19 |
| ఖుర్బానీ నియమాలు | 20 |



## ఎ.పి.హజ్‌బులెటిన్ చదవాలనుకుంటున్నారా?

వెంటనే చందాదారులుగా చేరండి. హజ్-ఉమ్రా విధివిధానాలను ఖురాన్ హదీస్‌ల ఆధారంగా ఇస్లామిక్ స్కాలర్స్ ఆధ్వర్యంలో "ఎ.పి.హజ్‌బులెటిన్"ను ఎపి హజ్ కమిటీ ప్రచురిస్తోంది. చందా వివరాలు విడి ప్రతి రూ.15/- సంవత్సర చందా రూ.85/- చందా మొత్తాన్ని ఇ.వో. ఎపి స్టేట్ హజ్ కమిటీ, **అకౌంట్ నెంబర్: 01023334 కార్పోరేషన్ బ్యాంక్, మెయిన్ బ్రాంచ్ విజయవాడ. ఐఎఫ్ఎస్ కోడ్: సిఓఆర్‌బి0000127** లో జమాచేయాలి.

## ఇస్లామిక్ స్కాలర్స్ నుంచి వ్యాసాల్ని ఆహ్వానిస్తున్నాం

ప్రతి నెల విడుదలౌతున్న హజ్‌బులెటిన్‌లో ప్రచురించడానికి ఇస్లామిక్ స్కాలర్స్ నుంచి హజ్, ఖురాన్, హదీస్‌కు సంబంధించిన ఆర్టికల్స్ (తెలుగు-ఉర్దూ భాషలో డిటిపి చేయించి ఓపెన్ ఫైల్ aphajjpro@gmail.comకు మెయిల్ చేయాలి). ప్రింట్ అవుట్ కానీ, రాత ప్రతిని కాని పంపరాదు.

అస్సలాము అలైకుమ్ వ రహ్మాతుల్లాహి వ బర్కాతహు వ మగిరతహు.....

# సంపాదకీయం

హజ్ ఇబాదత్ హై... టూర్ నై హోతా! నియ్యత్ సాఫ్ హోనా. సబర్ హోనా. దేఖా దేఖీ నహీ కర్‌నా. దుసరోంకో దేఖ్‌తే హుయే ఇబాదత్ కర్‌నా సయి నహీ హై. వక్త్ హయ్. సిఖో..హ్జ్రత్ సయ్యదనా ఇబ్రాహీం(అ), ఇస్మాయీల్(అ), హ్జ్రత్ హాజిరా(ర), ముహమ్మద్ ముస్తఫా(స) యే చారోంక అదాకా నామ్ హజ్ హై!

హజ్ విశిష్టత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. మానవ చరిత్రలో గొప్ప శాంతి సమావేశం హజ్. మనిషి తోటి వారిని ఇబ్బంది పెట్టకుండా ప్రేమతో వ్యవహరించడం, జంతువులు, పక్షులు, కీటకాలను సైతం హాని చేయకుండా వుండడం. హజ్ సందర్భంగా ఎవరి శాంతిని, ఏ ప్రాణిశాంతిని ఏ విధంగానైనా భంగపరచడం పూర్తిగా నిషిద్ధం. ఇక్కడ ముస్లింలు కలుసుకుని ఒకరి గురించి మరొకరు తెలుసుకుంటారు. వారి ఉమ్మడి వ్యవహారాలను అధ్యయనం చేస్తారు. సాధారణ సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తారు. ధార్మిక విశ్వాసానికి సంబంధించి అతి పెద్ద వార్షిక సమావేశమే హజ్‌యాత్ర. విశ్వజనీనతను, సోదరభావాన్ని, సమైక్యతను ప్రదర్శించేదే హజ్. వారంతా దేవుని పిలుపుకు బదులిస్తూ అక్కడికి చేరుకుంటారు. ఒకే విధమైన దుస్తులు ధరిస్తారు. ఒకే విధమైన నియమాలు పాటిస్తారు. ఒకే విధమైన వేడుకోలు పలుకుతుంటారు. ఒకే సమయంలో ఒకే విధమైన ప్రార్థనలు చేస్తుంటారు. అక్కడ రాజరికం ఉండదు. దేవుని పట్ల విధేయత మాత్రమే ఉంటుంది. అహంకారం ఉండదు. నమ్రత, నిబద్ధతలు మాత్రమే ఉంటాయి.

స్వార్థం, అసూయా ద్వేషం, మనోవాంఛల్ని త్యజించాలి. దుష్టభావనలు, దురాచారాలకు తర్పణం వదలాలి. మహనీయ ఇబ్రాహీం(అ) ఏ విధంగా అధర్మాన్ని ఈ ప్రపంచం నుంచి తుడిచివెయ్యడానికి సత్యధర్మ సంస్థాపన కోసం ఎలాంటి పరీక్షలను ఎదుర్కొన్నారో దైవ ప్రసన్నత కోసం తమ సర్వస్వాన్ని దైవ మార్గంలో అర్పించడానికి ఎలా సంసిద్ధులయ్యారో దాన్నుండి మనం స్ఫూర్తిని పొందాలి. సత్యం కోసం, ధర్మం కోసం, ధర్మసంస్థాపన కోసం, ఆ మార్గంలో ఎన్ని కష్టనష్టాలు, పరీక్షలు ఎదురైనా సహన స్థైర్యాలతో ఇబ్రాహీం(అ), ఇస్మాయీల్(అ) ఎలాంటి త్యాగాలు చేశారో, వాటి స్ఫూర్తితో తాము కూడా సిద్ధమని చాటి చెప్పడమే హజ్ ఆరాధనలోని నిగూఢార్థం.

దేవుని సేవలో భౌతిక ప్రయోజనాలు వదులుకునే సంసిద్ధతను ప్రకటించే సందర్భమే హజ్. ప్రవక్త ముహమ్మద్(స) జీవించిన చారిత్రక, ఆధ్యాత్మిక వాతావరణాన్ని ముస్లింలకు పరిచయం చేసే వేదిక హజ్‌యాత్ర. ఆ విధంగా వారికి అవసరమైన ప్రేరణ, ధార్మిక విశ్వాసంలో బలం లభిస్తాయి. హజ్ నిర్వహణలో ఆధ్మాత్మిక వికాసం, నైతిక ప్రగతి మనకు స్పష్టంగా కనిపిస్తాయి. ఇది బలమైన అంకిత భావాన్ని నేర్పే శిక్షణ. ఇది క్రమశిక్షణను అలవరిచే, మానవీయ ప్రయోజనాల స్పృహ కలిగించి, జ్ఞానాన్ని ప్రోత్సహించేదే హజ్.

ఈ ఏడాది నుంచి గ్రీన్ పరిధి 1000 మీటర్లకు తగ్గించారు. గతంలో 1500 మీటర్ల వరకు వున్న బిల్డింగ్‌లలో వసతి కల్పించేవారు. ఈ ఏడాది 35 వేల మంది గ్రీన్ క్యాటగిరిలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే 25 వేల మందికే గ్రీన్‌లో వసతి కల్పించడానికి అవకాశం వుంది కాబట్టి డ్రా ద్వారా గ్రీన్ క్యాటగిరి లిస్ట్ ఫైనల్ చేస్తామని సెంట్రల్ హజ్ కమిటీ చెబుతోంది. హాజీలకు హెల్త్ కార్డు ప్రత్యేకంగా పంపించనున్నారు. హజ్ యాత్రికుడికి సంబంధించి బ్యాగేజ్, గ్రీన్‌లో వండుకోవడం, రోడ్ దాటడం ఈ మూడు అంశాలే ప్రధాన సమస్య. ఈ మూడు సమస్యల్ని అధికమిస్తే హజ్ యాత్ర సుఖవంతమవుతుంది. హజ్ కర్‌నా హై, యా సౌదీ ఖానూన్ తోడ్నాహై, క్యా కర్ నా హై ఆప్ డిసైడ్ కరో.... గ్రీన్‌లో వండే సాహసం చేసి కష్టాలు తెచ్చుకోకండి.

**- మహమ్మద్ లియాఖత్ అలీ**
చీఫ్ ఎడిటర్

# హజ్ యాత్ర విశిష్టత

మీర్జా గఫార్ బేగ్
గుంటూరు, 9347075041

సర్వసృష్టికర్త సర్వేశ్వర ప్రభువైన అల్లాహుతాలా మానవులకు ఉన్నతస్థానమివ్వ దలచినపుడు వారిని అనేక విధాలుగా పరిక్షిస్తాడు. దైవాదేశపాలనలో ప్రేమ, మమకారాలు, ఆత్మీయతలకు ఏమాత్రం చోటివ్వక ఆ దైవంపై అచంచల విశ్వాసంతో తమ జీవిత సర్వస్వమూ అర్పింపనంసిద్ధులైన దైవజనులకు ఇహపరాలలో మహోన్నతస్థానంతో సత్కరిస్తాడు.

ఈ కోవకు చెందినదే దైవప్రవక్తలైన హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం, హజ్రత్ ఇస్మాయిల్(అలై) గార్ల జీవితం. బక్రీద్ పండుగ మనకొక మహత్తరమైన సంఘటనను గుర్తుకు తెస్తుంది. దేవుని ప్రియ ప్రవక్త హ॥ఇబ్రాహీం(అలై) తన ఏకైక సంతానాన్ని దైవానికి సమర్పించుకున్న అపూర్వ, చారిత్రాత్మక సన్నివేశం ప్రతీ ముస్లిం హృదయంలో కదలాడుతుంది.

ఐదువేల సంవత్సరాలకు పూర్వం నాటి మాట. దైవప్రవక్తల జీవన స్రవంతులలో హజ్రత్ ఇబ్రాహీం గారి జీవితం అసాధారణమైన త్యాగాలకు ప్రతీక. దేవుని ప్రీతికై హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జీవిత పర్యంతమూ తపిస్తూ అనేక పరీక్షలను ఎదుర్కొని సహనశీలత, త్యాగనిరతి, పాపభీతి, దైవాదేశ పాలన వంటి అనేక సుగుణాలతో అల్లాహుతాలాకు ప్రీతి పాత్రులైయ్యారు. వీరికి ఖలీలుల్లాహ్ అనే బిరుదు ఇవ్వబడింది. ఖలీలుల్లాహ్ అంటే దేవుని మిత్రులని అర్థము. ఇరాక్ దేశముల్లోని బహు దేవతారాధకులైన పురోహిత వంశంలో ఆజర్, అమిలహ్ దంపతులకు హజ్రత్ ఇబ్రాహీం(అలై) జన్మిస్తారు. ఆకాలంలో రాజ్యాలను పాలించే రాజులనే దేవుని అర్హతలిచ్చి పూజించేవారు. ఆదేశరాజు నమ్రూద్‌ను దేవునిగా ఆరాధిస్తుండే వారు. ఇటువంటి వాతావరణంలో జన్మించిన హజ్రత్ ఇబ్రాహీం(అలై) బాల్య దశనుండే తమ చుట్టూ ఉన్న ప్రకృతిని తిలకిస్తూ, పరిపరి విధాలుగా యోచిస్తూ, సృష్టివిధాత గురించి ఆలోచిస్తూ ఆకాశమున మెరిసే నక్షత్రాలనూ, చందమామనూ, సూర్య కిరణాల తేజోమయ కాంతినిచూసి "ఖాల హాజా రబ్బీ " ఇవియే నాప్రభువై యుండునా? అని భావిస్తారు, కానీ ఇవన్నియూ తమ తమ దినచర్యలను ముగించుకొని అస్తమిస్తుండటం చూస్తూ దీర్ఘాలోచనలో పరిపరివిధాలుగా ఆలోచిస్తుంటారు.

కాలంతో పాటు హజ్రత్ ఇబ్రాహీం(అలై) జ్ఞానోదయులై ఇవన్నియూ ఒక గుప్తశక్తికిలోనై నడుస్తున్నవనీ, ఆ కనిపించని అఖండశక్తియే అంతర్యామి తేజుడైన అల్లాహ్ అని గ్రహించి, దైవాజ్ఞతో ఏకేశ్వర నినాదాన్ని ప్రచారం గావిస్తారు. హజ్రత్ ఇబ్రాహీం గారి ఏకేశ్వర భోధనలు విన్న ఆదేశరాజు నమ్రూద్ హజ్రత్ ఇబ్రాహీం గారిని తన దర్బారునకు రప్పించి, తనను దేవునిగా అంగీకరించమని ఆదేశిస్తాడు.

హజ్రత్ ఇబ్రాహీం(అలై) నమ్రూద్‌కు సమ్ముఖులై, ఏమాత్రం వెరవక ఓ రాజా! నీవు కూడా నాలాంటి మానవ మాత్రుడవే కదా! నీలో అధికారంతో కూడిన ఆర్భాటం తప్ప నాకేమీ కనిపించటం లేదు. నా దేవుడైన అల్లాహుతాలా సూర్యుణి తూర్పు నుండి ఉదయింప చేస్తున్నాడు. నీలో గనుక ఆదేవుని శక్తి ఉంటే నీవు సూర్యుని పడమర నుండి ఉదయింపచేయి? అని అంటారు. హ॥ ఇబ్రాహీం(అలై) గారి మాటలకు సమాధాన మివ్వలేక ఆగ్రహోదగ్రుడైన నమ్రూద్ వీరిని శిక్షించటానికి ఒక మహా అగ్నిగుండము ఏర్పాటు చేసి మండుతున్న ఆ అగ్నిగుండములో ఇబ్రాహీం(అలై) గారిని పడదోయిస్తాడు, దేవుని ప్రియభక్తులు హ॥ఇబ్రాహీం ఖలీలుల్లా గారి స్పర్శ ఆ అగ్నికణాలకు తగిలినంతనే ఆ అగ్నిగుండం దైవాజ్ఞతో చల్ల బడిపోయి హ॥ఇబ్రాహీం(అలై)గారు సురక్షితంగా బైటికి వస్తారు. ఆ తరువాత ఆ అగ్నిగుండం నలుబది రోజుల వరకు రగుల్తూనే ఉంటుందని చరిత్ర ద్వారా

తెలుస్తుంది. ఇటువంటి అనేక పరీక్షలను ఎదుర్కొంటూ అల్లాహుతాలాకు తప్ప ఏమానవ మాత్రునికి భయపడనని, ఏ పదార్ధాల భయంకరమైన రూపాలైనా తనను సత్య మార్గం నుండి మరల్చ లేవని హజ్రత్ ఇబ్రాహీం(అలై) గారు నిరూపించారు. ఈ ఘటన జరిగిన తరువాత హజ్రత్ ఇబ్రాహీం(అలై) గారిని నమ్రూద్ దేశ బహిష్కార శిక్ష విధిస్తాడు. తాత ముత్తాతల గడ్డ ఇరాక్‌ను వదలి ఈజిప్టు, అరేబియా రాజ్యాలకేగి ఏకేశ్వర నినాదంతో మానవ హృదయాలలో వినూత్న చైతన్యము రగిలిస్తూ మిసర్ రాజ్యము చేరుకుంటారు.

ఆ దేశ రాజు రఖ్యూన్ హ॥ఇబ్రహీం(అలై) గారిలోని సత్యబోధలు వారిలోని సత్ ప్రవర్తన, సత్ గుణాలు చూసి ఎంతో గౌరవ మర్యాదలతో తన దర్బారునకు ఆహ్వానించి ఇబ్రహీం గారి మొదటి ధర్మపత్ని బీబీసారాగారి అంగీకారంతో తన కుమార్తె బీబి హజరాగారి నిచ్చి వివాహము జరిపిస్తాడు. హజ్రత్ ఇబ్రాహీం(అలై) గారి మొదటి భార్య బీబిసారాగారి యందు సంతానం కలగనందున ఈరెండవ భార్యయందైన సంతానప్రాప్తి కలుగుతుందేమోనవి ఆశిస్తారు. వృద్ధాప్యదశ వరకు వారికి సంతాన భాగ్యం కలుగక పోవటంతో తన తదనంతరం ఏకేశ్వర సందేశాన్ని ప్రచారంచేయటానికి తనకు ఒక ఉత్తమ సంతానం ప్రసాదించిమని దైవాన్ని వేడుకుంటారు. ఎట్టకేలకు 85 ఏళ్ళ వయస్సులో దేవుని చిత్తం వలన హజ్రతే బీబిహాజరా రజిఅల్లాహు అన్హా గారి గర్భాన హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం జన్మిస్తారు.

అయితే అల్లాహుతాలా హ॥ఇబ్రాహిం గారిని ఒక పరీక్షకు గురిచేశాడు. తమ భార్యా బిడ్డలను నిర్మానుష్య ఎడారిలో విడిచిపెట్టి రావలసిందిగా ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు కలగంటారు. తాము గన్న స్వప్నం దైవం పెట్టిన పరీక్షగా స్వీకరించిన హ॥ఇబ్రాహిం అలైహిస్సలాం విధేయురాలైన తన భార్యనూ, లేక లేక కలిగిన ముద్దు బిడ్డను ఎడారిలో విడిచిపెట్టి ఆ దైవంపై సంపూర్ణ విశ్వాసంతో తిరిగి వస్తారు. అది భయంకరమైన ఎడారి. దూరదూరాల వరకు జనసంచారం లేదు. ఒక్క వృక్షంగాని, గడ్డిపరకగాని, నీటి చుక్క గాని లేదు. నిలువ నీడ లేదు, పలికే వ్యక్తిలేడు, చివరికి జంతువులు, పక్షులు సైతం సంచరించుట లేవు.

ఈ భయానక వాతావరణంలో హజ్రతే బీబి హాజరా రజి అల్లాహు అన్హా గారి పరిస్థితి, పసి బాలుడైన హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాంగారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉండి ఉంటుందో ఆ దైవానికే ఎరుక. బాలుడైన హజ్రత్ ఇస్మాయిల్ దాహాగ్నికి తట్టుకోలేక ఆక్రంధిస్తుంటే ఆపసి బాలుని నేలపై పరుండబెట్టి తల్లి బీబి హాజరా రజియల్లాహు అన్హా గారు సమీపాన ఉన్న సఫా, మర్వ పర్వతాలపైకెక్కి నీటి జాడకై అశాంతితో అటూ, ఇటూ అన్వేషిస్తుంటారు. దైవదూత జిబ్రయీల్ (అలై) అల్లాహుతాలా ఆదేశానుసారం పసిబాలుడైన ఇస్మాయిల్ అలైహిస్సలామ్ గారి పాదాల మడమల రాపిడి కలిగిన చోట నీటి ఊటను ఉద్భవింపజేశారు.

ఈ మహిమను చూసి హజ్రతే బీబి హాజరా అల్లా హుతాలాకు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఆ నీటి ఊటే ఈనాడు లక్షలాది హజ్ యాత్రికులు అత్యంత పవిత్రంగా భావించే ఆబె జంజం పవిత్ర జలం.

ఆ ప్రాంతంలో నీటిజాడతో క్రమంగా జనాభా పెరిగిపోయి మక్కా నగరం ఏర్పడింది. ఆ ప్రాంతంలోనే హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలామ్ పెరగ సాగారు. కొంత కాలం తరువాత భార్యా బిడ్డలను వదలి వెళ్ళిన హజ్రత్ ఇబ్రాహిమ్ అలైహిస్సలామ్ దైవాదేశం మేరకు మక్కాకు వెళ్ళి భార్య, బిడ్డలను కలుసుకుంటారు. కుమారుడు ఇస్మాయిల్ గారితో కలిసి దేవుని గృహమైన కాబాలయాన్ని నిర్మిస్తారు.

కొంత కాలం తరువాత హజ్రత్ ఇబ్రాహిమ్ అలైహిస్సలామ్‌ను అల్లాహుత ఆలా మరొక పరీక్షకు గురిచేశాడు. అది మామూలు పరీక్ష కాదు. తమ ముద్దుల తనయుడు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలామ్ గారిని దేవుని పేర ఖుర్బాని (బలిదానము) అర్పించవలసినదిగా హజ్రత్ ఇబ్రాహిమ్ అలైహిస్సలామ్ కలగంటారు. దైవభీతి పరులైన ఇబ్రాహీమ్ అలైహిస్సలాం తాము గన్న స్వప్నము

దైవాదేశముగా భావించి కుమారుడైన హజ్రత్ ఇస్మాయిల్ గారిని దేవునిపేర బలివ్వ సంసిద్ధులౌతారు.

తల్లిదండ్రుల సర్వవాంఛలకు నిలయం సంతానమే కదా! ఏతల్లియైన, ఏతండ్రియైనా తమ హృదయ పీఠంపై లాలించిన సంతానాన్ని బలివ్వగలడా? కాని దైవభీతిపరులైన హ॥ఇబ్రాహిం అలై॥ తమ కుమారునితో ఈ విషయాన్ని వివరిస్తూ, కుమారా! ఇది దైవాజ్ఞయని నేను భావిస్తున్నాను, నీ అభీష్టమేమిటి అని ప్రశ్నించగా...... ఓ నాతండ్రీ ! మీరు దేవుని ప్రవక్త! మీకు ఏ ఆదేశం లభించిందో దాన్ని మీరు ఆచరించండి. నేను సహనంతో వ్యవహరిస్తాను అని కుమారుడు సంసిద్ధత తెలియజేయటంతో హజ్రత్ ఇస్మాయిల్ గారిని వెంట బెట్టుకొని మీనా అనే కొండ ప్రదేశం వద్దకు చేరుకుంటారు. కుమారుని కళ్ళకు గంతలు కట్టి తాను కూడా కళ్ళకు గంతలు కట్టుకొని పదునైన కర్కశ కరవాలము చేతబూని మండుతున్న కఠోర శిలలపై ఇస్మాయిల్ గారిని పరుండ బెట్టి అల్లాహ్ నామము ఉచ్ఛరిస్తూ హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం గారి కుత్తుకపై కత్తితో జబహ్ చేయడానికి ఉద్యుక్తులౌతారు.

ఇంతలో " ఓ ఇబ్రాహీమ్ నీవు గన్న స్వప్నము నిజం చేయబూనితివి, అల్లాహుతఆలా కేవలం పరీక్షించాలని భావించాడు, ఇబ్రాహీమ్, ఇస్మాయిల్ ల సంకల్పాని, ధృఢచిత్తాన్ని, విధేయతను, ఆజ్ఞా పాలనకు మెచ్చి తన దాసులను కరుణించాడు" అనే ఆకాశవాణి వినబడి, క్షణకాలంలో జిబ్రయిల్ దూత ద్వారా ఓ దుంబా పొట్టేలు జాతికి చెందిన జంతువు ప్రత్యక్షమౌతుంది. ఇస్మాయిల్ గారికి బదులుగా ఆ దుంబాను దేవుని పేర ఖుర్బానీ అర్పించవలసినదిగా ఆదేశమౌతుంది.

ఈవిధంగా అల్లాహుతాలా పెట్టిన పరీక్షలో నెగ్గి దైవం పట్ల తమకు గల సంపూర్ణ విశ్వాసాన్ని, విధేయతను ప్రదర్శించి త్యాగ నిరతికి మారు పేరుగా చిరస్మరణీయు లైయ్యారు హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం.

ఈదుల్ అజ్హా (బక్రీద్) పండుగ ఇబ్రాహీమ్, ఇస్మాయిల్ అలైహిస్సలాం గార్ల జ్ఞాపకార్థం వారి త్యాగ నిరతిని స్మరించుకుంటూ ప్రపంచ ముస్లిములు జంతువు యొక్క ఖుర్బాని ద్వారా ఒక విశ్వాసి అవసరమైనపుడు అల్లాహుతఆలా ప్రీతి కొరకు, ధర్మనిరతి కొరకు తమప్రాణాలను సైతం త్యాగం చేసే భావనను వ్యక్తపరచే సాంప్రదాయాన్ని ప్రపంచ ముస్లింలు కొనసాగిస్తున్నారు. ఇన్షా అల్లాహ్ ప్రళయకాలం వరకు కొనసాగిస్తారు.

ఇస్లామి క్యాలెండర్ ప్రకారం సంవత్సరపు 12వ నెల జిల్‌హిజ్జా. ఈ నెల ప్రారంభానికి కొద్దిరోజుల ముందు ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది ముస్లిం స్త్రీ, పురుషులు, దేవుని ఏకత్వానికి ప్రతీకగా నిలచిన పవిత్ర కాబా గృహాన్ని దర్శించేందుకు ఏకేశ్వరునిపై అచంచలమైన విశ్వాసంతో హజ్ యాత్ర కొరకు అరబ్ దేశంలోని మక్కా నగరానికి చేరుకుంటారు. ఇస్లాం యొక్క మూల సిద్ధాంతా లలో ఒక్కటైన హజ్ యాత్ర ఆర్థికస్తోమత కల్గిన ప్రతి ముస్లిం స్త్రీ పురుషులపై విధియై యున్నది.

సిరి సంపదలు కలిగియుండి, ఆరోగ్యవంతుడై కూడా హజ్ యాత్రను చేయక, ఖుర్బానీ అర్పించక నిర్లక్ష్యం వహించే వ్యక్తిని మించిన దురదృష్టవంతుడు మరొకరు ఉండక పోవచ్చు. హజ్ అనేది కేవలం అల్లా హుతాలా ప్రీతి బడయటానికే చేయబడాలి, అంటే అందులో ఏ ప్రాపంచిక ప్రయోజనం కాని, కీర్తి ప్రతిష్ఠల కాంక్ష కాని, ప్రదర్శనా బుద్ధిగాని కలిగి యుండరాదు.

హజ్‌ను పవిత్ర సంకల్పంతో నెరవేర్చే వ్యక్తి తల్లి గర్భం నుండి అప్పుడే జన్మించిన శిశువు వలె పాప రహితుడై పవిత్రునిగా రూపొందుతాడు అని దైవ ప్రవక్త కారుణ్య మూర్తి ముహమ్మద్(స్వల్లం) వారి వాక్కై యున్నది.

హజ్ యాత్రకెళ్ళిన హాజీలు జిలహజ్ నెల 8వ రోజు నుండి 12వ రోజు వరకు గల 5 రోజుల కాలంలో విధితమైన హజ్ నియమావళిని పూర్తిచేస్తారు.

హజ్ యాత్రకెళ్ళిన హాజీలు కాబాలయము చుట్టూ (తవాఫ్) ప్రదక్షిణలు చేస్తారు. కాబా ప్రదక్షిణలు

తప్ప ప్రపంచంలో మరెక్కడైనను(తవాఫ్) ప్రదక్షిణలు చేయడం ఇస్లాంలో నిషేధమై యున్నది.

ఆనాడు ఇస్మాయీల్ గారి దాహపు తృష్ణ తీర్చడానికై హజ్రతే హాజరా రజి అల్లాహు అన్హా గారు ఎక్కి దిగిన సఫా, మర్వా పర్వత పంక్తులపై హాజీలు సయీ చేస్తారు. ఇస్మాయీల్ గారి పాదాల రాపిడివల్ల జనించిన ఆబె జంజం పవిత్రజలాన్ని త్రాగి పునీతులౌతారు.

హజ్రత్ ఇబ్రాహిం, హజ్రత్ ఇస్మాయీల్ గార్ల దైవాజ్ఞపాలనా క్రమంలో షైతాన్ వీరికి 3సార్లు అడ్డు పడతాడు, ఈ 3సార్లూ ఆదుష్టశక్తి షైతాన్‌పై రాళ్ళు విసిరి తరిమి కొడుతుంది. ఆదుష్టశక్తి షైతాను హజ్రత్ ఇబ్రాహిం, హజ్రత్ ఇస్మాయీల్ గార్లను ప్రలోభపర్చ ప్రయత్నించిన ఆ మూడు చోట్లా 3స్థంభాలున్నాయి. హజ్ యాత్రకెళ్లిన హాజీలు ఆస్థంభాలపై చిన్నచిన్న రాళ్లను విసిరి దుష్టశక్తులపై ధార్మిక చింతనాపరుల ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తారు. జిల్ హిజ్జా 9వ తేదీన ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన హాజీలంతా అరఫాత్ మైదానములో చేరి దైవకారుణ్యాన్ని అభిలషిస్తూ ప్రార్థనలు చేస్తారు. జిల్ హిజ్జా 10వ రోజున ఖుర్బానీని అర్పిస్తారు. ఆ రోజున ఖుర్బానీని మించిన పుణ్యకార్యం మరేదీ లేదని దైవ ప్రవక్త కారుణ్యామూర్తి హ॥ మహమ్మద్ ముస్తఫా సల్లం వారి ప్రవచనాల ద్వారా తెలుస్తున్నది.

మక్కాలో నిర్వర్తించవలసిన విధులను నిర్వర్తించి, అక్కడి నుండి మదీనాకు పయనమైన హాజీలు మదీనాలో ఆదర్శ విశ్వమహాప్రవక్త సర్వరే కౌనైన్ హజ్రత్ మొహమ్మద్ ముస్తఫా సల్లం వారి స్వహస్తాలతో నిర్మించ బడిన మస్‌జిదే నబవీను, ప్రవక్తవారిని ఖననం గావించిన సమాధిని, ఇస్లాం ధర్మసంస్థాపన కొరకు అమరులైన వారి ఖనన స్థలాలను దర్శించి పునీతులై పుణ్యఫలాలను, శు భాలను పొంది తిరిగి తమతమ స్వస్థలాలకు పయనమౌతారు.

హజ్ఆరాధన మనిషిని అన్నిరకాల దుర్గుణాలకు దూరంగా ఉంచి, సహనశీలతా, త్యాగనిరతి, పాపభీతి, వాగ్దాన పాలన వంటి అసంఖ్యాక సుగుణాలను మానవుల్లో జనింపజేసి సర్వమానవ సమానత్వానికీ, విశ్వమానవ సౌభ్రాతృ త్వానికీ పూలబాటలు పరచి, ఇహపర సాఫల్యానికి ప్రతీకగా నిలుస్తుంది హజ్ యాత్ర.

అల్లాహుతఆలా ముస్లిములందరికి కేవలం దైవాజ్ఞ పాలన కొరకు హజ్ చేసే సద్బుద్ధినీ, దైవ కారుణ్యాన్ని అభిలషిస్తూ ఖుర్బాని అర్పించే మహద్భాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్. వ ఆఖిరుదావాన అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

# తావ్వాఫ్ ప్రయోజనాలు

*స్వాభావికంగా మానవుని శరీరం నిరంతరం క్షీణిస్తూ ఉంటుంది. మానవుని శరీరం క్రమానుగతంగా క్షీణించడాన్ని వయస్సు పెరగడం అని మనం పేర్కొంటాం. మానవుని శరీరం క్షీణించకుండా సంపూర్ణంగా నిరోధించేందుకై 7 ప్రదక్షిణలు చేయడం తప్పనిసరి. అందుకై 7 ప్రదక్షిణలతో కూడిన తవ్వాఫ్ మానవుని కొరకు ఎంతో ప్రయోజనకారిగా రూపొందుతుంది. ఒక వేళ మందు పని చేయనట్లయితే వైద్యుడు మరొక 7 రోజుల కొరకు మందును సూచిస్తాడు. అదే విధంగా మానవుడు కాబా గృహం చుట్టూ పదే పదే 7 ప్రదక్షిణలతో కూడిన తవ్వాఫ్ చేయడం వల్ల శరీరం క్షీణించడం సంపూర్ణంగా నిరోధించబడుతుంది. హజ్ చేసి వెనుదిరిగి వచ్చిన వ్యక్తులెందరో తమ ఆరోగ్యం హజ్ అనంతరం ఎంతగానో మెరుగుపడిందని పేర్కొన్నారు. ఆ ప్రయోజనం మాటి మాటికి తవ్వాఫ్ మరియు జమ్ జమ్ నీటిని త్రాగడం అనే రెండు చర్యలు మానవుని ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయనే విషయం రుజువయింది. కాబా చుట్టూ 7 ప్రదక్షిణలు చేయడం వల్ల మానవుని శరీరం క్షీణించడమనే ప్రక్రియ ఆగిపోతుంది. ఒక వేళ మనం 52 తవ్వాఫ్‌లు చేసినట్లయితే అది 52 వారాలకు అనగా ఒక సంవత్సర కాలానికి సమానం అవుతుంది. 52 తవ్వాఫ్‌లు చేయడం వల్ల మన సంవత్సర కాలపు వయస్సు పెరగకుండా నిలిచిపోతుంది. అనగా మన వయస్సు ఒక సంవత్సర కాలం వరకు స్తంభించి పోతుంది. అదే విధంగా శరీరాన్ని క్షీణించకుండా సంపూర్ణంగా నిరోధించడం 7 రోజుల్లో సంభవమవుతుంది. అందుకే కాబా చుట్టూ 7 ప్రదక్షిణలు చేయమని ఆదేశించడం జరిగింది.*



# హజ్ యాత్రికులకు ప్రత్యేక సూచనలు

అనువాదకులు : ముహమ్మద్ కరీముల్లాహ్, షేఖ్ నజీర్ అహ్మద్
(ఇస్లామీయ సత్యమార్గ ప్రచార కేంద్రం, రబువా, రియాద్ సౌజన్యంతో)

## 1. కేవలం అల్లాహ్ కోసమే మీ సంకల్పాన్ని నిశ్చయించుకోవటం

ఉమ్రా లేక హజ్ యాత్ర కేవలం అల్లాహ్ కోసమే చేస్తున్నామని దృఢ సంకల్పం చేసుకోవాలి. ఈ పుణ్య యాత్రలో వెచ్చించే సమయానికి, సంపదకు, శారీరక ప్రయాసలకు ప్రసాదించబడే ప్రతిఫలితం మీ సంకల్పం లోని చిత్తశుద్ధి మరియు అల్లాహ్‌ను మెప్పించే మీ ప్రయత్నంలోని దైవసమర్పణ, భయభక్తుల పై ఆధారపడి ఉంటుంది. దివ్యఖుర్ఆన్ లో సూరహ్ బఖరా 2:197 లో అల్లాహ్ హజ్ యాత్రికులను ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు 'హజ్ యాత్రకు ప్రయాణ సామగ్రిని తీసుకువెళ్ళండి. భయ భక్తులు అన్నింటికంటే ఉత్తమమైన సామగ్రి'. ఇంకా ఇదే వచనంలో అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు 'అరఫాత్ నుండి బయలుదేరి, మష్అరె హరామ్ వద్ద ఆగి, అల్లాహ్‌ను స్మరించండి. అల్లాహ్ మీకు హితోపదేశం చేసిన విధంగా ఆయనను ధ్యానించండి'. చేసిన పాపాల గురించి పశ్చాత్తాపం, తౌబా (క్షమాపణ వేడుకోవటం), అల్లాహ్ ధ్యానం, నమాజు, ఖుర్ఆన్ పఠనం, ఇంకా మాట్లాడే ప్రతి మాట, చేసే ప్రతి పని అల్లాహ్ తప్పక చూస్తున్నాడని జ్ఞాపకం ఉంచుకోవటం, మరియు తోటివారికి కష్టం, నష్టం కలిగించకుండా సహనంతో, ఓర్పుతో మెలగటం, వీలయినంత ఎక్కువగా సహాయ సహకారాలు అందించటం మొదలైన వాటిని మీరు అత్యుత్తమైన విధంగా ఆచరించటానికి ప్రయత్నించండి.

సహీహ్ బుఖారీ హదీస్ గ్రంథంలోని 'హజ్జె మబ్రూర్ (అంటే సున్నత్ ప్రకారం చేసిన హజ్) వలన గతంలో చేసిన పాపాలన్నీ క్షమించబడతాయి' అనే ముఖ్య విషయం తప్పక గుర్తుంచుకోవాలి. కాబట్టి హజ్ యాత్రను చాలా జాగ్రత్తగా, ప్రతి అడుగు అల్లాహ్ స్వీకరించే విధంగా వేయాలి. ప్రతి మాట అల్లాహ్ మెచ్చే విధంగా పలకాలి. అల్లాహ్ యొక్క ధ్యానం, ఆరాధనా పద్ధతులతో పాటు



ఇతరులకు ఎటువంటి కష్టం కలిగించకుండా హజ్ యాత్ర పూర్తి చేయటానికి మనస్పూర్తిగా ప్రయత్నించాలి.

## 2. హజ్, ఉమ్రా మరియు వాటికి సంబంధించిన నియమ నిబంధనలను నేర్చుకోవటం

ప్రతి ఒక్కరు హజ్ యొక్క షరతులు మరియు తప్పని సరిగా ఆచరించవలసిన ఆచరణలు, హజ్ యొక్క మూలస్థంభాలు మరియు సున్నత్ విధానములు పూర్తిగా నేర్చుకుని అల్లాహ్ ఆదేశించిన ఈ ఆరాధనను సరైన జ్ఞానంతో ఉత్తమంగా నెరవేర్చటానికి ప్రయత్నించాలి.

హజ్ గురించి తెలుసుకునే అవకాశం ఉన్నా, తెలుసుకోవటానికి ఎటువంటి ప్రయత్నం చేయకుండా, అజ్ఞానంతోనే ఏదో విధంగా పూర్తిచేయాలనుకోవటం అవివేకం.

అజ్ఞానం వలన చేయవలసిన ఆచరణలు వదిలి వేయటం, చేయకూడని పనులు చేయటం ద్వారా తప్పులు జరిగి, హజ్ నిర్వీర్యం కావటానికి అవకాశం ఉంది. పూర్వ కాలంలోను మరియు ప్రస్తుత కాలంలోను అనేక మంది ఉలేమాలు హజ్ యాత్ర గురించి వివరంగా వ్రాసిన అనేక పుస్తకములు వివిధ భాషలలో అందుబాటులో ఉన్నాయి. హజ్ యాత్రికులు వీటిని తప్పనిసరిగా చదవాలి. తెలుసుకోవాలి. ఏదైనా విషయం అర్థం కాక పోతే, ఉలేమాలను లేక జ్ఞానవంతులను సంప్రదించి తెలుసుకోవాలి.

## 3. పాపముల నుండి క్షమాపణ వేడుకోవటం (తౌబా చేయటం)

దివ్యఖుర్ఆన్ సూరహ్ అత్ తహ్రీమ్ 66:8 అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు "ఓ విశ్వసులారా! చిత్తశుద్ధితో క్షమాపణ వేడుకుంటూ అల్లాహ్ వైపుకు మరలండి"

నిజమైన తౌబా (అంటే పశ్చాత్తాపంతో కూడిన క్షమాపణ) యొక్క చిహ్నాలు:-

1) చెడు పనున్నింటినీ మరియు పాపములన్నింటినీ వదిలివేయటం.

2) చేసిన చెడు పనుల మరియు పాపముల గురించి చిత్తశుద్ధితో పశ్చాత్తాపపడటం.

3) మరల అటువంటి చెడు పనులు, పాపములు తిరిగి చేయకుండా దృఢ సంకల్పం చేసుకోవటం.

4) ఇతరులకు చెందిన సంపద, గౌరవమర్యాదలు.. మొదలైన వాటిని తిరిగి వారికి అప్పగించడం.

5) హజ్ యాత్ర ఖర్చుల కోసం ధర్మబద్ధమైన (హలాల్) సంపాదనను ఎన్నుకోవడం.

ప్రతి ఒక్కరు హజ్ చేయటం కోసం ధర్మ బద్ధమైన(హలాల్) పద్ధతి ద్వారా సంపాదించిన ధనాన్ని మాత్రమే ఎన్నుకోవాలి. ఎవరైనా హజ్ యాత్ర పూర్తిచేసినా గాని, ఒకవేళ వారి సంపాదన అధర్మ పద్ధతుల ద్వారా సంపాదించినదైతే, వారి హజ్ స్వీకరించబడినదనటానికి ఎటువంటి గ్యారంటీ లేదు.

ఒక హదీస్‌లో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా బోధించారు. "పవిత్రమైన సంపాదనతో హజ్ యాత్రకు బయలుదేరినట్లయితే, వాహనంలో మొదటి అడుగు పెట్టి 'లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్' అని పలకగానే, 'లబ్బైక్ వశ్శాదిఖ్, మీ సామానులు పవిత్రమైనవి, మీ వాహనం పవిత్రమైనది మరియు మీ హజ్ స్వీకరించబడుతుంది' అని ఆకాశం నుండి జవాబు వస్తుంది.'' కాని ఒకవేళ ఎవరైనా అధర్మపద్ధతిలో సంపాదించిన ధనంతో హజ్ యాత్రకు బయలుదేరితే, వాహనంలో మొదటి అడుగు పెట్టి 'లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్' అని పలకగానే, 'లా లబ్బైక్ వశ్శాదిఖ్, మీ సామానులు అపవిత్రమైనవి, మీ వాహనం అపవిత్రమైనది మరియు మీ హజ్ పాపములతో నిండి ఉన్నది మరియు అది స్వీకరించబడదు' అని ఆకాశం నుండి జవాబు వస్తుంది.'' కాబట్టి హజ్ యాత్ర ఖర్చులకు కేవలం పవిత్రమైన, ధర్మంగా, ఇతరుల హక్కులను ఉల్లంఘించకుండా సంపాదించిన ధనం మాత్రమే వెచ్చించాలి.

హజ్ ప్రయాణం కోసం మంచి నడవడిక గల స్నేహితులను ఎన్నుకోండి. ప్రయాణ సంప్రదాయములు (ఆదాబె సఫర్), ప్రయాణంలో చేసే వివిధ దుఆ(ప్రార్థన)లు ముందుగా తెలుసుకోవాలి. ప్రయాణ ప్రారంభంలో చేయవలసిన ప్రార్థనలు మీకు నేర్చుకోండి. వాహనం ఎత్తుగా ఉండే ప్రదేశం వైపుకు ప్రయాణించేటప్పుడు 'అల్లాహు అక్బర్' అని, పల్లం వైపుకు ప్రయాణించేటప్పుడు 'సుభహానల్లాహ్' అని, దారిలో విరామం కోసం ఆగినప్పుడు 'అఊదు బి కలిమాతిల్లాహిత్తామత మిన్ షర్రి మా ఖలఖ్' అంటే 'అతడే సృష్టించిన దుష్టశక్తుల బారి నుండి నేను పవిత్రమైన, సంపూర్ణమైన అల్లాహ్ యొక్క పదాల ద్వారా రక్షణ వేడుకుంటున్నాను' అని ప్రార్థించినట్లయితే విశ్రాంతి ప్రదేశాలలో వారికి అల్లాహ్ కృప వలన ఎటువంటి హాని కలుగదు.

## 4. హజ్ యాత్రలో గుర్తుపెట్టుకోవాల్సినవి

1. నమాజు సమయం అయినప్పుడు, వెంటనే చేస్తున్న పని ఆపి, నమాజు కోసం తయారు కావాలి. నమాజును ఆలస్యం చేసే లేక నమాజును నిరోధించే ఏ పనిలోను అల్లాహ్ యొక్క శుభాలు ఉండవు.
2. మీ ఖాళీ సమయాలలో, వీలయినంత ఎక్కువగా ఖుర్ఆన్ పఠనం మరియు కంఠస్థం చేయుటానికి

---

# అయతుల్ కుర్సీ

**అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూము లా త ఖుజుహూ సినతువ్ వ్వలా నౌమున్ ల్లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ జి , మన్ జల్లజీ యష్ ఫవూ ఇన్ దహూ ఇల్లా బి ఇజ్నిహీ యలము మా బైన అయదీహిం వమా ఖల్ ఫహుం వలా యుహీతూన బిషయ్యిమ్మిన్ ఇల్మిహీ ఇల్లా బి మాషా అ వసి అకుర్ సియ్యుహు స్సమావతి వల్‌అర్జ వలా య ఊదుహూ హిఫ్ జుహుమా వహువల్ అలియ్యుల్ అజీం (ఖుర్ ఆన్ 2:255).**

ఆయన అల్లా. ఆయన తప్ప దాస్యానికి అర్హుడు ఎవరూ లేరు. ఆయన హమేషా సజీవుడుగా వుంటాడు. అందరినీ ఆదుకునేవాడు. ఆయనకు నిద్ర, కునుకూ రావు. భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనదే. ఆయన ఆజ్ఞ లేనిదే సిఫారసు చేసేవారు ఎవరున్నారు? ప్రాణులకు ముందూ వెనుకలలో ఏమున్నదో ఆయన ఎరుగు. ఆయన కోరిన మేరకు తప్ప ఆయన జ్ఞానం నుండి వారు ఏమి గ్రహించలేరు. ఆయన పీటం భూమి ఆకాశాలను ఆవరించి వుంది. ఆ రెండింటి సంరక్షణ ఆయనకు అలుపు తెప్పించదు. ఆయన అందరికన్నా ఉన్నతుడు మరియు గొప్పవాడు.



ప్రయత్నించాలి. మీరు చదివే ప్రతి ఒక్క అక్షరానికి కనీసం 10 పుణ్యాలు లభిస్తాయనే హదీస్‌ను మరిచిపోవద్దు.

**3.** తోటి వారితో మంచిగా ప్రవర్తించండి, ఉత్తమమైన పద్ధతిలో వ్యవహరించండి.

**4.** ఎటువంటి ప్రయోజనం కలిగించని అనవసర విషయాల గురించిన వాదనలు, ఘర్షణలు చేయవద్దు. దీని వలన మీ అమూల్యమైన దుఆల సమయం వృధా అవుతుంది. అల్లాహ్ వీటిని నిషేధించాడు. సూరహ్ బఖరా **2:197** వచనంలో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు 'హజ్ సమయం లో అతడు కామచేష్టలకూ, దుష్కార్యాలకూ, ఘర్షణలకూ దూరంగా ఉండాలి. మీరు చేసే ప్రతి పుణ్యకార్యం అల్లాహ్‌కు తెలుస్తుంది'. కాబట్టి హజ్ యాత్రకోసం సంకల్పం(నియత్) చేసుకున్న ప్రతి ఒక్కరు, అన్ని విధాల తప్పుడు మాటలను, పదాలను పలుక రాదు. నాలుకను పూర్తిగా అదుపులో ఉంచుకోవలెను. ఏదేని కారణం వలన అల్లాహ్ యొక్క ధ్యానంలో, స్మరణలో నాలుకను బిజీగా ఉంచలేక పోయినా, అనవసరపు మాటలతో దానిని బిజీ చేయవద్దు.

ప్రతి హజ్ యాత్రికుడు అరఫాత్, మీనా, ముజ్దలిఫాలలో సమయాన్ని తమకు ఇహపరలోకాలలో ప్రయోజనం కలిగించేలా ఇస్లామీయ ధర్మ విషయాలు నేర్చుకోవటంలో, తోటివారికి సహాయ పడటంలో, అల్లాహ్ యొక్క ధ్యానంలో, వివిధ ఆరాధనలలో, నమాజ్‌లో పూర్తిగా గడపాలి. హాని కలిగించే విషయాలు, మాటలతో సమయాన్ని వృధా చేయటం నుండి దూరంగా ఉండండి.

**5.** ఇస్లాం ధర్మం ప్రకారం జీవిస్తున్న స్నేహితుడితో హజ్ యాత్ర చేయటానికి ప్రయత్నించండి. తోటివారిలో అటువంటి వ్యక్తిని కనిపెట్టి వారితో ఎక్కువగా ఉండటానికి ప్రయత్నించాలి.

**6.** మీకు తెలిసిన వివధ ఇస్లామీయ కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందటానికి ప్రయత్నించాలి.

**7.** మీ గ్రూపు అమీర్ అనుమతి లేకుండా వేరే చోటుకి వెళ్ళవద్దు. మీకు వేరే చోటుకి వెళ్ళవలసిన అవసరం ఏర్పడినట్లయితే, ఆరోగ్యం పాడైతే, అలసిపోతే, మీ గ్రూపు అమీర్‌కు వెంటనే తెలియజేయాలి. దీని వలన మీకు త్వరగా సహాయం అందించటానికి అవకాశం ఉంటుంది.

**8.** ప్రయాణ సౌలభ్యం కోసం మీరున్న స్థలంలో, హజ్‌కు వెళ్ళుతున్న వారందరినీ కొన్ని గ్రూపులుగా విభజించి, ఒక్కో గ్రూపుకు ఒక్కో సూపర్ వైజర్‌ను నియమించటం జరుగుతుంది. మీకు కేటాయించబడిన గ్రూపు పేరు, నెంబరు, ముఅల్లిమ్ పేరు, మొబైల్ నెంబరు, మీనాలోని టెంట్ నెంబరు తప్పక గుర్తుంచుకోవలెను. ఒక గ్రూపులోని వారు వేరే గ్రూపువారితో అనుమతి లేకుండా ఎక్కువ సమయం గడపటం నిషేధించబడినది.

**9.** హజ్ యాత్ర మొదలైనప్పటి నుండి తిరిగి వచ్చేవరకు పొగత్రాగటం (సిగరెట్) పూర్తిగా నిషేధించబడినది. ఒంటరిగాఉన్నా(బాత్రూమ్‌లోనైనా సరే), అందరితో ఉన్నా, ప్రయాణంలో ఉన్నా, తమ తమ టెంట్‌లలో ఉన్నా ఏ



సమయంలోను మొత్తం హజ్ యాత్రలో అస్సలు పొగత్రాగరాదు.

10. విశ్రాంతి, విరామ సమయాలలో పూర్తి నిశ్శబ్దాన్ని పాటించాలి.

11. మీకు ఏదైనా సందేహం కలిగినా, ఏదైనా సమస్య వచ్చినా, ఏ ఇబ్బంది కలిగినా, మీ గ్రూపుకు బాధ్యత వహిస్తున్న ధర్మ ప్రచారకుడిని (దాయిని) వెంటనే సంప్రదించాలి. ఇన్షా అల్లాహ్ మీకు సరైన సహాయం ఉత్తమమైన రీతిలో వెంటనే లభిస్తుంది. అలా వీలుపడక పోతే కనీసం మీతో ఉన్న ముఅఉల్లిమ్ (సూపర్ వైజర్) నైనా సంప్రదించాలి.

## 5. క్రింది విషయాలను మరచిపోవద్దు

1. మీతో పాటు ఇహ్రామ్, బెల్టు, సబ్బు, రబ్బరు చెప్పులు, టూత్ బ్రష్, టూత్ పేష్టు మొదలైన పర్సనల్ వస్తువులు ఒక చిన్న బ్యాగులో సర్దుకుని వెంట తీసుకువెళ్ళండి. దీనిని బస్సు క్రింది భాగంలోని లగేజీ ప్రాంతంలో ఉంచాలి. ఇంకో ఇహ్రామ్ మరియు బెల్టు మాత్రం వేరే చేతిసంచి (ప్లాష్టిక్)లో బస్సులోని తమ తమ సీటు పై భాగంలో పెట్టుకోండి.

2. హజ్ యాత్రకోసం ప్రత్యేకంగా తయారు చేయబడిన ఎపి హజ్ బులెటిన్ మీతో పెట్టుకోండి.

3. మీతో పాటు బ్లాంకెట్లు, పరుపులు తీసుకు రావద్దు. అవసరమైన చోట అందజేస్తారు.

4. ప్రతి ఒక్కరు తోటి ప్రయాణికుడికి వీలయినంతగా సహాయసహకారాలు అందజేయటానికి మనస్పూర్తిగా ప్రయత్నించండి. వారు కూడా మీలాగే అల్లాహ్ యొక్క గౌరవ అతిథులనే విషయం మరచిపోవద్దు.

## 6. అత్యంత ముఖ్యమైన విషయం

గ్రూపులో బయలుదేరిన యాత్రికులందరూ, తిరిగి ఆంధ్రప్రదేశ్ వచ్చే వరకు ఎట్టిపరిస్థితులలోను ఎటువంటి కారణం వలనైనా సరే, గ్రూపును వదలకూడదు. ఎవరైనా తమ దూరదేశాల నుండి హజ్ కోసం వచ్చిన బంధువులను, స్నేహితులను కలవాలనే ఆలోచనలతో ఉన్నట్లయితే, గ్రూప్ అమీర్‌కు తెలియజేయాలి. మక్కా చేరిన తర్వాత, గ్రూపును వదిలి వేరే వారితో గడపటం పూర్తిగా నిషేధించబడినది. ఇది హాజీల శ్రేయస్సుకోసం లాభదాయకం.

ఎమర్జన్సీలో సంప్రదించవలసిన వ్యక్తుల ఫోను నెంబర్లు చిన్న పేపరు పై వ్రాసుకుని ఎల్లప్పుడూ దగ్గరగా ఉంచుకోవాలి. మధ్య మధ్యలో వారికి ఫోను చేసి మీ క్షేమసమాచారాలు తెలియజేస్తూ ఉండాలి.

# ప్రవక్త(స) అరాఫాత్‌లో చేసిన ప్రసంగం

**పరస్పరం ఎలా మసలుకోవాలి, తోటి మానవులతో ఎలా వ్యవహరించాలి మొదలైన విషయాలు స్పష్టంగా తెలియచేశారు. ముఖ్యంగా ఆయన జాతి, తెగ, వర్ణ వర్గ వివక్షలను నిమ్నోన్నతా భేదభావాలను నిరసిస్తూ సమానత్వం, సౌభ్రాతృత్వాలను గురించి నొక్కి చెప్పారు. కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి, ప్రతి దినపు ఐదు తప్పని సరి నమాజులను పూర్తిచేయండి, రమదాన్ నెలలో తప్పనిసరిగా ఉపవాసం ఉండండి. తప్పనిసరిగా జకాత్ పేదలకు పంచి పెట్టండి. ఒకవేళ మీకు తగిన శక్తిసామర్థ్యాలు ఉన్నట్లయితే, హజ్ పూర్తిచేయండి.**

**అనువాదం: కరీంఖాన్, హైదరాబాద్**

*అనంత కరుణామయుడూ, అపార కృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో...*

అది అరబ్ చరిత్రలోనే అపూర్వ సమావేశం. **623**వ సంవత్సరం. ప్రపంచం నలుమూల నుండి వచ్చిన దాదాపు లక్షన్నర స్త్రీపురుషుల సమూహం. హజ్‌యాత్రలో భాగంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెపై కూర్చుని జబలె రహ్మత్ వద్ద ప్రసంగించారు.

అల్లాహ్‌ను ప్రశంసించి, కృతజ్ఞతలు తెలిపిన తర్వాత ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సంబోధించారు.

“ఓ ప్రజలారా! నేను చెప్పేదంతా శ్రద్ధగా వినండి. ఎందుకంటే నేను వచ్చే సంవత్సరం మీ మధ్యన జీవించి ఉంటానో లేదో నాకు తెలియదు. కాబట్టి, నేను మీకు చెబుతున్న దానిని చాలా జాగ్రత్తగా వినండి మరియు ఈ పదాలను (సందేశాన్ని) నేడు ఇక్కడ హాజరు కాలేక పోయిన వారికి కూడా చేర్చండి.

ఓ ప్రజలారా! మీరు ఈ నెలను, ఈ దినమును పవిత్రమైనదిగా పరిగణించినట్లే, ప్రతి ముస్లిం యొక్క జీవితాన్ని(ప్రాణాన్ని) మరియు సంపదను(ఆస్తిని) పవిత్రమైన విశ్వాస నిక్షేపంగా(నమ్మికగా) పరిగణించాలి. మీ వద్ద నమ్మకంతో ఉంచిన వస్తువుల్ని, వాటి అసలైన యజమానులకు తిరిగి వాపసు చేయాలి. మీరు ఎవ్వరికీ హాని కలిగించకూడదు, దాని వలన మీకెవ్వరూ హాని కలిగించరు. ‘నిశ్చయంగా మీరు మీ రబ్ (ప్రభువు)ను కలుసుకోబోతున్నారు మరియు ఆయన నిశ్చయంగా మీ కర్మల లెక్క తీసుకోబోతున్నాడు’ అనే విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలి.

మీరు వడ్డీ తీసుకోవటాన్ని అల్లాహ్ నిషేధించాడు. కాబట్టి ఇక మీదట వడ్డీ వ్యాపారానికి సంబంధించిన నియమ నిబంధనలన్నీ, హక్కులన్నీ రద్దు చేయబడినవి. మీ యొక్క అసలు మూలధనం మాత్రం మీరు తీసుకో వచ్చును. మీరు అసమానత్వాన్ని (హెచ్చు తగ్గులను, భేదాలను, వైషమ్యాలను) బలవంతంగా రుద్దకూడదు మరియు సహించ కూడదు. వడ్డీ నిషేధించబడినదని అల్లాహ్ తీర్పునిచ్చినాడు మరియు అబ్బాస్ ఇబ్నె అబ్దుల్ ముత్తలిబ్ కు చెల్లించ వలసి ఉన్న మొత్తం వడ్డీ ఇక మీదట రద్దు చేయబడినది.

షైతాన్ నుండి మీ ధర్మాన్ని కాపాడుకునేందుకు అప్రమత్తంగా (జాగ్రత్తగా) ఉండండి. అతడు పెద్ద పెద్ద విషయాలలో మిమ్మల్ని తప్పు దారి పట్టించే శక్తి తనకు ఏ మాత్రం లేదని తెలుసుకుని, తన ఆశలన్నీ వదులు కున్నాడు. కాబట్టి చిన్న చిన్న విషయాలలో కూడా అతడిని అనుసరించకుండా అప్రమత్తంగా ఉండండి.

ఓ ప్రజలారా! మీ స్త్రీలపై మీకు కొన్ని ప్రత్యేక

హక్కులు ఉన్నమాట వాస్తవమే కాని వారికి కూడా మీ పై హక్కులు ఉన్నాయి. జ్ఞాపకం ఉంచుకోండి, కేవలం అల్లాహ్ పై ఉన్న విశ్వాసం ఆధారంగానే మరియు అల్లాహ్ యొక్క అనుమతి మూలంగానే మీరు వారిని తమ తమ భార్యలుగా చేసుకున్నారు.

మీ స్త్రీలతో మంచిగా ప్రవర్తించండి మరియు దయాదాక్షిణ్యాలతో వ్యవహరించండి ఎందుకంటే వారు మీ జీవిత భాగస్వాములు మరియు శ్రద్ధాభక్తులతో, సేవా నిరతితో సహాయ సహకారాలందించే అంకితమైన సహాయకులు. ఒకవేళ వారు స్థిరంగా మీ హక్కులను పూర్తి చేస్తున్నట్లయితే, మీ నుండి దయతో ఆహారం (అన్న పానీయాలు) మరియు దుస్తులు పొందే హక్కు వారి స్వంతమవుతుంది. ఇంకా మీరు అనుమతించని (ఇష్ట పడని) వారితో, వారు స్నేహంగా మెలగకూడదనేది మరియు తమశీలాన్ని అస్సలు కోల్పోకూడదనేది (వ్యభిచ రించకూడదు, తుంటరిగా ప్రవర్తించకూడదు) వారిపై మీకున్న హక్కు.

ఓ ప్రజలారా! అత్యావశ్యకంగా నా మాట వినండి. కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి, ప్రతి దినపు ఐదు తప్పని సరి నమాజులను పూర్తిచేయండి, రమదాన్ నెలలో తప్పనిసరిగా ఉపవాసం ఉండండి మరియు తప్పనిసరి అయిన విధి దానం(జకాత్) పేదలకు పంచి పెట్టండి. ఒకవేళ మీకు తగిన శక్తిసామర్థ్యాలు ఉన్నట్లయితే, హజ్ పూర్తిచేయండి.

మొత్తం మానవజాతి ఆదం(అ) సంతతి యే, మరియు అరబ్ వాసులకు ఇతరులపై ఎటువంటి ఆధిక్యం లేదు, మరియు ఇతరులకు అరబ్ వాసులపై ఎటువంటి ఆధిక్యం లేదు. అలాగే నల్లవారి పై తెల్లవారికి ఎటువంటి ఆధిక్యం లేదు మరియు తెల్లవారిపై నల్లవారికి ఎటువంటి ఆధిక్యం లేదు, కేవలం దైవభక్తి మరియు మంచి నడవడికలో తప్ప.

ప్రతి ఒక్క ముస్లిం, ప్రతి ఒక్క ఇతర ముస్లింకు సోదరుడని మరియు ముస్లింలు సోదర భావాన్ని తప్పక స్థాపించాలని గ్రహించండి. తోటి ముస్లింలకు చెందిన వాటిపై, మీకు ఎటువంటి అధికారం లేదు. కాని వారు ఇష్టపూర్వకంగా, మనస్ఫూర్తిగా, స్వతంత్రంగా మీకిస్తే తప్ప. కాబట్టి, ఈ విధంగా మీకు మీరే (ఇతరుల హక్కును గౌరవించకుండా) అన్యాయం చేసుకోవద్దు.

జ్ఞాపకం ఉంచుకోండి, ఒకరోజు మీరు అల్లాహ్ ముందు హాజరుకాబోతున్నారు. మీరు చేసిన ప్రతి పనికి, ప్రతి ఆచరణకు ఆ రోజున సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి, జాగ్రత్త! నేను ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయిన తర్వాత మీరు సత్యమార్గానికి దూరం కావద్దు.

ఓ ప్రజలారా! నా తర్వాత వేరే ప్రవక్త లేక వేరే సందేశహరుడు రారు. మరియు ఏ క్రొత్త ధర్మమూ పుట్టదు. కాబట్టి వివేకంతో, జ్ఞానంతో, బుద్ధితో సరిగ్గా వ్యవహరించండి.

ఓ ప్రజలారా! ఇంకా, నేను మీకు తెలియజేస్తున్న ఈ పదాలను మంచిగా అర్థం చేసుకోండి. నేను నా వెనుక (నా తర్వాత) రెండు విషయాలను వదిలి వెళ్ళుతున్నాను, ఒకటి దివ్యఖుర్‌ఆన్ మరియు రెండోది నా నిదర్శనం (దృష్టాంతం, ఉదాహరణ (సున్నత్) మరియు మీరు ఈ రెండింటినీ గనుక అనుసరిస్తే, ఎట్టి పరిస్థితిలోను నశించిపోరు.

నా వాక్కులు వింటున్నమీరందరూ, వీటిని ఇతరులకు చేర్చండి. ఇంకా ఆ ఇతరులు వేరే ఇతరులకు చేర్చాలి. అలా విన్నవారిలో చిట్టచివరి తరం వారు, ఇప్పుడు నా నుండి ప్రత్యక్షంగా వింటున్న మీకంటే ఇంకా మంచిగా అర్థం చేసుకోవటానికి కూడా ఆస్కారం ఉన్నది.

ఇలా ముహమ్మద్ ప్రవక్త(స) ప్రజలకు హితబోధ చేస్తూ పరస్పరం ఎలా మసలుకోవాలి, తోటి మానవులతో ఎలా వ్యవహరించాలి మొదలైన విషయాలు స్పష్టంగా తెలియచేశారు. ముఖ్యంగా ఆయన జాతి, తెగ, వర్ణ వర్గ వివక్షలను నిర్మూలిస్తూ భేదభావాలను నిరసిస్తూ సమానత్వం, సౌభ్రాతృత్వాలను గురించి నొక్కి చెప్పారు.

చివర్లో ఆయన "ప్రజలారా! నేను దైవసందేశాన్ని మీకు అందజేశానా? అని ప్రశ్నించినప్పుడు - అందజేశారు మీరు" హాజీలంతా ముక్తకంఠంతో అన్నారు. ఇది విని ప్రవక్త(స) దీనికి నీవే సాక్షివి అని మూడుసార్లు అన్నారు.

# నమాజు చేస్తే లాభాలు

**ఉపవాసం, జకాత్, హజ్ తదితర ఆదేశాలన్నియూ ప్రవక్త భువిపై ఉండగా ఇవ్వబడ్డాయి, కాని నమాజ్ విషయానికొస్తే అల్లాహ్ ప్రవక్తను దివిపైకి పిలుచుకొని గొప్ప బహుమానంగా ప్రసాదించాడు. అందుకే దీనికున్నంత ప్రాముఖ్యత, ఘనత మరే ఆరాధనకు లేదు, ఇది ప్రతి ముస్లింపై ఐదు వేళల్లో పాటించడం విధిగా ఉంది. నమాజు లాభాలు ఇలా ఉన్నాయి:**

1 మస్జిద్‌కు వెళ్ళే వ్యక్తి యొక్క జామిన్ అల్లాహ్ ఉన్నాడు. (అబూదావూద్ 2494).

2 మస్జిద్‌కు వచ్చిపోయే ప్రతి అడుగుకు బదులు ఒక పుణ్యం పెరిగి, ఒక పాపం తగ్గుతుంది. (ముస్లిం 654).

3 నమాజు చేసేవారికి తోడుగా అల్లాహ్ ఉన్నాడు. (సూర మాఇద 5:12).

4 నమాజు చేసేవారికి అల్లాహ్ వద్ద ఉన్నత స్థానాలు, మన్నింపు, గౌరవప్రదమైన ఆహారం ఉంది. (సూర అన్ ఫాల్ 8:3,4).

5 మస్జిద్‌లో నమాజు స్థాపించేవారే సన్మార్గ భాగ్యులు. (తౌబా 9:18).

6 నమాజు చేయువారికి ప్రళయదినాన ప్రవక్త తోడు ప్రాప్తియగును. (ముస్లిం 489).

7 నమాజుకై మస్జిద్‌కు వెళ్ళినప్పుడల్లా అల్లాహ్ స్వర్గంలో ఆతిథ్యం ఏర్పాటు చేస్తాడు. (బుఖారి 662, ముస్లిం 669).

8 ఫర్జ్ నమాజు కొరకు మస్జిద్‌కు వెళ్ళినప్పుడల్లా హజ్ చేసినంత పుణ్యం, అదే చాష్త్ నమాజ్ చేసినప్పుడల్లా ఉమ్రా చేసినంత పుణ్యం లభిస్తుంది. (అబూ దావూద్ 558).

9 చీకటి వేళల్లో నమాజుకై మస్జిద్‌కు వెళ్ళే వారి కొరకు అల్లాహ్ ప్రళయదినాన సంపూర్ణ కాంతి ప్రసాదిస్తాడు. (అబూ దావూద్ 561).

10 నమాజు చేయడం వల్ల మనిషి చెడు నడత, అశ్లీలత నుండి దూరంగా ఉండగలడు. (అన్ కబూత్ 45).

11 సరియైన పద్ధతిలో నమాజు చేస్తే మనిషిలోని దురాశ, అత్యాశ, కలవరం, పిసినారితనాలు దూరమవుతాయి. (మఆరిజ్ 19-21).

**నమాజును స్థాపించనివారు ఎవరు? ఇహపరాల్లో వారికి ఎలాంటి శిక్ష ఉంటుంది? సమాధిలో వారి గతి ఏమవుతుంది? ఖుర్ఆన్ హదీసు ఆధారంగా సంక్షిప్త రూపంలో తెలుసుకుందాం.**

1 నమాజు చేయడంలో అశ్రద్ధ వహించేవారికి 'వైల్' ఉంది (మాఊన్ 4,5).

2 నమాజులో బద్ధకం చేసేవారు అపమార్గంలో ఉన్నారు. (నిసా 141,142).

3 నమాజులో సోమరితనం చూపేవారి వద్ద ఎంత ఆస్తి సంపద, పిల్లలు ఉన్నా అవి వారికి ఓ శిక్ష లాంటివే. (తౌబా 54,55).

4 వేళ తప్పి, తనిష్టానుసారం నమాజుచేసే వారి కొరకు 'ఘయ్య్' ఉంది(అంటే వినాశం, దుర్గతి, నరకంలోని ఓ గుండం).

5 ఇక పూర్తిగా నమాజు చేయనివారి స్థానం నరకం. (ముద్దస్సిర్ 42,43).

6 వ్యాపారం, వ్యవసాయం, సంతానం సాకుతో నమాజు వదిలితే అలాంటి వారు నష్టంలో ఉన్నారు.(మునాఫిఖూన్ 9).

7 నమాజు విషయాన్ని ఎగితాళి చేసేవారు, పరిహసించేవారు బుద్ధిజ్ఞానాలకు అతిదూరం ఉన్నవారు. (మాఇద 58).

8 నమాజు చేయనివారు ముష్రికులు (రూం 31).

9 ముస్లిం మరియు కాఫిర్ల మధ్యలో వ్యత్యాసం నమాజు మానడమే. (ముస్లిం 82).

10 నమాజు చేయని వారికి ప్రళయదినాన ఏలాంటి నిదర్శనం, కాంతి, మోక్షము ఉండదు, ఇంకా అతను ఖారూన్, హామాన్, ఫిర్ఔన్ మరియు ఉబయ్యి బిన్ ఖలఫ్‌లకు తోడుగా ఉంటాడు. (ముస్నద్ అహ్మద్ 11/141).

11 ప్రళయదినాన తొలి ప్రశ్న నమాజు గురించే. (అబూదావూద్ 864).

# 2017 హజ్‌యాత్ర సమాచారం

**ఏప్రిల్ 13, 14, 15 మూడు రోజుల పాటు ముంబాయిలో జరిగి టిఓటి కార్యక్రమంలో హజ్‌కు సంబంధించి ఉన్నతాధికారులు, మత పెద్దల అభిప్రాయాలు, సూచనలు**

1) హజ్రత్ సయ్యదనా ఇబ్రాహీం(అ), హజ్రత్ సయ్యదనా ఇస్మాయీల్(అ), సయిదీనా హాజిరా(అ), హజ్రత్ సయ్యదనా ముహమ్మద్ ముస్తఫా(స) ఇన్‌కే అదాకా నామ్ హి హజ్ హై!

2) ఇండియా హజ్ కోటా 1,70,025 ఇందులో సెంట్రల్ హజ్ కమిటీకి 1,25,025, (ఇందులో కేంద్ర ప్రభుత్వ కోటా 500, ఖాదిముల్ హుజ్జాజ్ కోటా 625, మెహరం కోటా 200) ప్రైవేట్ టూర్ ఆపరేటర్స్‌కు 45,000

3) కేవలం 28 శాతం మాత్రమే ఆన్ లైన్‌లో దరఖాస్తులు వచ్చాయి.
కేరళ నుంచి అత్యధికంగా 95,236 దరఖాస్తులు వచ్చాయి.
ఎపి, జార్ఖండ్ 95 శాతం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేశారు.

4) 70 + క్యాటగిరి అంతగా పెరగడం లేదు కానీ, 4, 5, 6 సార్లు దరఖాస్తు చేసుకున్న వారికి సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. భవిష్యత్‌లో పెద్ద సమస్యగా మారనుంది.

5) 2017, జులై 24వ తేదీ నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు ఇండియా నుంచి మదీనాకు విమానాలు వెళ్తాయి.
2017, ఆగస్టు 8వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఇండియా నుంచే మక్కాకు విమానాలు వెళ్తాయి. అయితే హైదరాబాద్ నుంచి బయలుదేరే విమానాల షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు.

6) సబ్సిడీ టికెట్ 62,065 రూపాయలు
ఎయిర్ ఇండియా 12, సౌదీ ఎయిర్‌లైన్స్ 7, ఫ్లైనాస్ 2 విమానాలు హజ్ యాత్రికుల్ని తీసుకువెళ్తాయి.
మొత్తం 400 ట్రిప్‌లలో 30, 35 రోజుల్లో హజ్ యాత్రికులు సౌదీ అరేబియా చేరుకుంటారు.
హజ్ యాత్రికుడు మరణించిన సమయంలోనే సగం టికెట్ వాపస్ ఇస్తారు. ప్రయాణం రద్దు చేసుకుని ముందు రావాలంటే ప్రైవేట్‌గా టికెట్ కొని రావాల్సిందే.

7) సిమ్ కార్డు బాధ్యత హజ్ కమిటీకి లేదు. హజ్ యాత్రికుడే సిమ్‌కు సంబంధించి స్వంత ఏర్పాటు చేసుకోవాలి. ఇమిగ్రేషన్ జరిగేటప్పుడు కంట్రోల్ నెంబర్ పాస్‌పోర్ట్‌పై కూడా నోట్ చేస్తారు. బార్‌కోడ్ వుంటోంది. ఇమిగ్రేషన్ కార్డు సగం ముక్క యాత్రికుడికి ఎయిర్‌పోర్ట్‌లో ఇస్తారు. దానిపై వున్న బార్ కోడ్, కంట్రోల్ నెంబర్ చూపిస్తే హజ్ యాత్రికుడికి సిమ్ కార్డు లభిస్తుంది.

8) ఉమ్రా నియత్‌తో పాటు లబ్బైక్ మూడు సార్లు చదివితేనే ఇహ్రాం మొదలైనట్లు. భార్యా, భర్తల మధ్య సంబంధం హరాం అవుతుంది.

9) మక్కాకు 20 కిలోమీటర్ల ముందు సరిహద్దు వస్తుంది. ప్రవక్త(స) కాలంలో ఇదే స్థలంలో హుదేబియా ఒప్పందం జరిగింది. మీకు కేటాయించిన బిల్డింగ్ నెంబర్, రూం నెంబర్ గుర్తు పెట్టుకోండి. ప్రయాణం చేసి వచ్చారు. హడావిడి, తొందర వద్దు కాబట్టి విశ్రాంతి తీసుకోండి. ఆ తరువాత ఉమ్రా పూర్తి చేయడానికి కాబాకు వెళ్ళండి. తవాఫ్ చేయండి. తవాఫ్ చేయాలంటే వజూ తప్పని సరి. హజ్రేఅస్వద్‌ను సూచిస్తూ పైన గ్రీన్ లైట్ వుంటుంది. కింద మార్కింగ్ చూపిస్తూ లైన్ వుంటుంది. అక్కడ నిలబడి తవాఫ్ నియత్ చేయండి. (నమాజ్ నియత్ చేసేలా రెండు చేతులు చెవుల వద్ద పెట్టి వదిలిపెట్టండి) మళ్ళీ రెండు అరచేతులు హజ్రే అస్వద్ వైపు చూపించి ఆ

చేతుల్ని ముద్దాడండి) ఇప్పుడు తవాఫ్ ప్రారంభించండి. మొత్తం 7 చక్కర్లు పూర్తి చేస్తే ఒక తవాఫ్ అవుతుంది. 7 చక్కర్లలో కుడి భుజం కనిపిస్తూ వుండాలి. ఇందులో మూడు చక్కర్లలో పహిల్వాన్‌లా గర్వంతో నడవాలి. ప్రతి చక్కర్‌కు హజ్రేఅస్వద్ వద్ద నియత్ చేయాలి. 7 చక్కర్లు పూర్తి అయిన తరువాత 8వ సారి మీ అరచేతుల్ని హజ్రేఅస్వద్‌కు చూపిస్తూ బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని 2 రకాత్‌లు వాజిబుల్ తవాఫ్ చదవాలి. మళ్ళీ 9వ సారి మీ అరచేతుల్ని హజ్రేఅస్వద్ వైపు చూపించి బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని, తక్బిర్ పఠిస్తూ సయీ చేయడానికి సఫా ప్రదేశానికి చేరుకోవాలి.

10) సఫా వద్దకు చేరుకుని కాబా గృహం వైపు తిరిగి దువా చేసేటప్పుడు చేతులు పెట్టినట్లు పెట్టి సయీ నియత్ చేసుకొని సఫా నుంచి మర్వా మధ్య నడవాలి. దీన్ని సయీ అంటారు. ఆ తరువాత తలవెంట్రుకలు తీసివేయండి. (కత్తిరించుకోండి)

11) ఈ ఏడాది గ్రీన్‌కు 4,500 సౌదీ రియాల్, అజీజియాకు 2,580 సౌదీ రియాల్ చార్జ్ చేస్తున్నారు.
గతంలో మదీనాకు 500 సౌదీ రియాల్ ఛార్జ్ చేసేవారు ఇప్పుడు 700 సౌదీ రియాల్‌కు పెంచారు.
మీనాలో బస ఏర్పాటు కోసం 800 సౌదీ రియాల్ ఛార్జ్ చేసేవారు. ఇప్పుడు 1050 సౌదీ రియాల్‌కు పెంచారు.

12) ఈ ఏడాది నుంచి గ్రీన్ పరిధి 1000 మీటర్లకు తగ్గించారు. గతంలో 1500 మీటర్ల వరకు వున్న బిల్డింగ్‌లలో వసతి కల్పించేవారు.

13) ఈ ఏడాది నుంచే అర్ఫాత్ మైదానంలో ఫైర్ ప్రూఫ్ టెంట్స్, కూలర్లు ఏర్పాటు చేయనున్నారు.
5 రోజులు హజ్ దినాలు
8 రోజులు మదీనాలో వుంటారు.

14) హజ్ యాత్రికుడికి సంబంధించి బ్యాగేజ్, గ్రీన్‌లో వండుకోవడం, రోడ్ దాటడం ఈ మూడు అంశాలే ప్రధాన సమస్య. ఈ మూడు సమస్యల్ని అధికమిస్తే హజ్ యాత్ర సుఖవంతమవుతుంది.

15) కుకింగ్ ఇబాదత్‌సే దూర్ కర్తాహై! కుకింగ్‌సే నమాజ్, ఇబాదత్‌మే ఖలల్ పడగయా! సవాబ్ హాసిల్ కర్‌నేకేలియా కోషిష్ కరో! గ్రీన్‌లో వండడానికి ప్రయత్నించవద్దు. దాల్, సబ్జీ, మటన్ కేవలం 8 రియాల్‌కే లభిస్తుంది. దీంతో రోటీ ఫ్రీగా ఇస్తారు. ఇద్దరు హాయిగా తినవచ్చు. మక్కాలోని గ్రీన్‌లో, మదీనాలో వండుకునే సదుపాయం పూర్తిగా నిషేధించారు. హజ్ కర్‌నా హై, యా సౌదీ ఖానూన్ తోడ్నాహై, క్యా కర్ నా హై ఆప్ డిసైడ్ కరో.... గ్రీన్‌లో వండే సాహసం చేసి కష్టాలు తెచ్చుకోకండి. సౌదీ పోలీస్ సివిల్ డ్రస్‌మే పూరీ ఖబర్ రఖ్‌తీ హై! వండుకోవద్దు 'హొటల్ మే తాజా ఖానా ఖాయియే'

16) అనుమతి లేని వ్యక్తులకు ఖుర్బానీ డబ్బులు ఇవ్వవదు. ఐడిబిఐ బ్యాంక్ ద్వారా ఖుర్బానీ చెల్లించండి.

17) ప్రతి 12 మందికి ఒక టాయెలెట్, అజీజియాలో 30 మందికి ఒక కిచెన్ సదుపాయం వుంది.

19) హజ్ యాత్రికుడు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లతో పాటుకళ్ళజోడు, మెడకు బెల్ట్, నడుముకు బెల్ట్ ఉపయోగిస్తుంటే వాటిని తీసుకువెళ్ళాలి. కూల్‌డ్రింక్స్ అసలు తాగవద్దు. కేవలం మంచి నీరు, జమ్‌జమ్ నీటిని తాగాలి, విపరీతమైన ఎండ వుంటుంది. కాబట్టి శరీరాన్ని చల్లగా వుంచుకోండి. చల్లటి నీటితోనే స్నానం చేయండి. ఎవరైనా వ్యక్తి స్పృహ తప్పితే ఆ వ్యక్తికి ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీరు తాగించవద్దు. ఆ వ్యక్తి స్పృహలోకి వచ్చి తాను నీరు తాగుతానంటే వాటర్ బాటిల్ అతని చేతికి ఇవ్వండి. అతనే బాటిల్ మూత తీసి వాటర్ తాగే స్పృహ అతనికి ఉంటేనే నీరు తాగించాలి.

20) నిప్పు మండాలన్నా, మనిషి బ్రతకాలన్నా కావాల్సింది ఆక్సిజన్. Fuel + Heat + Oxygen = Fire ఏదైనా

తగలబడినప్పుడు పై మూడింటిలో ఏ ఒక్కటి తొలగించినా నిప్పు ఆరిపోతోంది.

21) హజ్ ఆగస్టు 30వ తేదీన బుధవారం నుంచి ప్రారంభం అవుతుంది. మంగళవారం 29వ తేదీ రాత్రే బస్సుల్లో, ట్రైన్‌లో యాత్రికుల్ని మీనా తరలిస్తారు. ట్రైన్ టికెట్ బ్రెస్‌లెట్‌లా డిజైన్ చేశారు. ఏడు రోజుల పాటు ట్రైన్‌లో ప్రయాణానికి అనుమతి వుంటుంది. హాజీ తన చేతికి వాచ్ కట్టుకున్నట్లు తొడగాలి. ట్రైన్ టికెట్ బ్యాగ్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్టుకోరాదు. చేతికే తప్పనిసరిగా తొడగాలి. అప్పుడే మీ ప్రయాణం సుఖవంతం అవుతుంది. లేక పోతే మీరు మీ గ్రూప్ నుంచి విడిపోతారు. మీతో వున్న వారు ట్రైన్‌లో వెళ్ళిపోతారు. మీరు రైలు స్టేషన్ బయట నిలబడి పోతారు. మళ్ళీ టికెట్ కొని ప్రయాణం చేయాల్సి వుంటుంది.

22) ఆగస్టు 30వ తేదీ మీనాలోనే బస చేయాలి. హజ్ కోసం సన్నద్ధం కావాలి. 30వ తేదీ బుధవారం రాత్రి బస్సుల్లో, ట్రైన్‌లో అర్ఫాత్ మైదానానికి తరలిస్తారు.

23) ఆగస్టు 31వ తేదీ గురువారం నాడు అర్ఫాత్ రోజు. ఏ వ్యక్తి అయితే అర్ఫా రోజు సూర్యోదయం నుంచి సూర్య హస్తమయం మధ్యలో ఒక క్షణికకాలం అర్ఫాత్ మైదానంలో నిలబడినా అతని హజ్ పూర్తి అవుతుంది. హజ్ ఫరజ్, వాజిబ్‌లలో ఏదైనా మిస్ అయితే దమ్ ఇవ్వవచ్చు కాని అర్ఫాత్‌లో నిలబడడం దానికి ప్రత్యామ్నాయం లేదు. అర్ఫాత్ చేరుకుంటేనే హజ్ అవుతుంది. అర్ఫా కా దిన్ జబర్దస్త్ దిన్.. మగ్ ఫిరత్ కా దిన్... అల్లాహ్ జోష్ మే రహెతా హై!

ఆజ్ అల్లాహ తాలానే బులాయా హై దేనేకే లియే! అర్ఫా రోజు హజ్ యాత్రికుడు ఉపవాసం ఉండరాదు. ప్రవక్త(స) అర్ఫా మైదానంలో ఐదు గంటల పాటు దువా చేశారు.

మీరు జిద్దా చేరుకొని 15 రోజులు పూర్తి అయితే ముఖీమ్ అవుతారు. 15 రోజుల కంటే తక్కువ ఉంటే ముసాఫిర్ అవుతారు. దీన్ని బట్టి పూర్తి రకాత్‌లు నమాజ్ చేయాలా? లేక సగం చేయాలా అనేది మీరే నిర్ణయించుకోండి. అతి ముఖ్యమైన రోజు. హజ్ రోజు. ఫజర్, జొహర్, అసర్ నమాజ్ చేయండి.

24) మగ్రిబ్ నమాజ్ చేయకుండా ముజ్దలిఫా వెళ్ళాలి. మగ్రిబ్, ఇషా నమాజ్ చదవండి. ఆ తరువాత కాబులి చనా సైజ్‌లో 70 కంకరరాళ్ళు సేకరించండి. ముజ్దలిఫాలో తహజ్జుద్ నమాజ్ ప్రవక్త(స) చదవలేదు. ఫజర్ 2 రకాత్ సున్నత్, 2 రకాత్ ఫరజ్ చదివి మరో గంట సేపు అక్కడే వుండి జమ్‌రాత్ షైతాన్ పై రాళ్ళు వేయడానికి వెళ్ళండి.

25) ఈద్ నమాజ్ హజ్ యాత్రికుడికి వుండదు. సెప్టెంబర్ 1 శుక్రవారం. ఈ రోజు పెద్ద షైతాన్‌పై 7 కంకర రాళ్ళు వేయాలి. షైతాన్‌పై రాళ్ళు వేయడానికి మీ గ్రూప్‌తో కలిసి వెళ్ళండి. ఆ తరువాత ఖుర్బానీ ఇవ్వాలి. మీరు సౌదీ అరేబియా ప్రభుత్వంచే అనుమతి పొందిన బ్యాంక్‌లో డబ్బు చెల్లిస్తే ఖుర్బానీ అయిపోతుంది కాబట్టి తల వెంట్రుకలు తీసివేసి స్నానం చేసి మాములు వస్త్రాలు ధరించి తవాఫే జియారత్ చేయడానికి కాబాకు వెళ్ళాలి.

26) తవాఫే జియారత్ - ఉమ్రాలో చేసినట్లే తవాఫ్, సయీ చేయాలి. లేకపోతే నియత్ తవాఫే జియారత్ అని చేయాలి.

27) ఆ తరువాత మీనా చేరుకొని మీకు కేటాయించిన టెంట్‌లలో విశ్రాంతి తీసుకుంటూ ఐదు సార్లు నమాజ్ పూర్తి చేసుకోవాలి.

28) సెప్టెంబర్ 2, శనివారం మీనా టెంట్ నుంచి జమ్‌రాత్‌కు వెళ్ళి మూడు షైతాన్‌లపై 7రాళ్ల చొప్పున 21రాళ్ళు వేయాలి. మళ్ళీ మీనా టెంట్ చేరుకొని విశ్రాంతి తీసుకోవాలి.

29) సెప్టెంబర్ 3 ఆదివారం నాడు జొహర్ నమాజ్ తరువాత జమ్‌రాత్‌కు వెళ్ళి మూడు షైతాన్‌లపై రాళ్ళు వేసి మగ్రిబ్ కంటే ముందు మీనా విడిచిపెట్టాలి.

30) లేకపోతే సోమవారం నాడు కూడా మీనాలోనే వుండి మూడు షైతాన్‌లపై రాళ్ళు వేయాలి.

31) హజ్‌లో మొత్తం 3 ఫరజ్‌లు (ఇహ్రాం, అర్ఫాత్‌లో ఉండడం, కాబాకు వెళ్ళి తవాఫే జియారత్ చేయడం)

32) హజ్‌లో మొత్తం 6 వాజిబ్‌లు (ఫజర్ నమాజ్ వరకు ముజ్దలిఫాలో ఉండటం, షైతాన్‌పై రాళ్ళు వేయడం, జంతువు ఖుర్బానీ ఇవ్వడం, తలవెంట్రుకలు తీసివేయడం, సఫా మర్వా సయీ చేయడం, మక్కా విడిచి వెళ్ళేటప్పుడు తవాఫే విదా చేయడం)

33) మదీనా వెళ్ళండి. 40 నమాజ్‌లు జమాత్‌తో చేయండి. ఖురాన్, దరూద్ ఎక్కువగా చదవండి. రియాజుల్ జన్నాలో నమాజ్ చదవండి. ఎందు కంటే రియాజుల్ జన్నా జన్నత్ నుంచి వచ్చిన ప్రదేశం. ఖయామత్ రోజు అది జన్నత్‌లోకి వెళ్ళిపోతుంది. అల్లా వాగ్దానం చేస్తున్నాడు ఒక సారి జన్నత్‌లో వచ్చిన వ్యక్తి మళ్ళీ నరకంలోకి వెళ్ళడని. ఈ ప్రదేశంలో మీరు నమాజ్ చేస్తే జన్నత్‌లో చేసినట్లే. కాబట్టి మీరు ఒక సారి జన్నత్‌లోకి వెళ్ళి వచ్చారు. అల్లా నిర్ణయం. హజ్ చేసిన వ్యక్తికి పేదరికం వుండదు. నరకం నుంచి కాపాడతానని అల్లా వాగ్దానం చేస్తున్నాడు.

34) హజ్ పాలసీ తయారు చేస్తున్నాం. 1994-95లో సముద్రమార్గం ద్వారా హజ్ యాత్రకు వెళ్ళే వారు. 15 నుంచి 20 రోజుల సమయం పట్టేది. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. కేవలం రెండు, మూడు రోజుల్లోనే ముంబాయి నుంచి జిద్దా చేరుకోవచ్చు. మళ్ళీ సముద్రమార్గం ద్వారా హజ్ యాత్రికుల్ని జిద్దా పంపాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నామని కేంద్ర మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నక్వి ఈ సందర్భంగా చెప్పారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఖర్చు తగ్గించడంలో భాగంగా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు.

35) హజ్ యాత్రకు వెళ్తున్న హజ్ యాత్రికుడు ఇప్పట్టి నుంచే ప్రతి రోజు మూడు కిలోమీటర్లు నడవండి.

36) ఇమిగ్రేషన్ కంట్రోల్ నెంబర్ చూపించి జిద్దాలో, మక్కాలో సిమ్ కార్డు పొందవచ్చు.

37) ఎమోషన్స్ కంట్రోల్‌లో పెట్టుకోండి.

38) సౌదీలో అపరిచిత వ్యక్తులతో (హాజీలతో) దోస్తీ చేయవద్దు.

39) ట్యాక్సీలో కూర్చుంటే ముందు మగవారు ఆ తరువాత మహిళలు కూర్చోవాలి. దిగేటప్పుడు ముందు మహిళలు, ఆ తరువాత మగవారు దిగాలి. బయటికి వెళ్ళినప్పుడు గ్రూప్‌గా కలిసి వెళ్ళాలి.

40) శుక్రవారం నమాజ్‌కు ఉదయం 9 గంటలకు ముందే కాబాకు చేరుకోండి. జుమ్మా నమాజ్ అయిన వెంటనే బయటికి రావద్దు. అసర్ నమాజ్ తరువాతే బయటికి రండి. ఎండ చాలా ఎక్కువగా వుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల సమయం మధ్యలో బయట తిరగవద్దు.

41) మీనాలో బ్రేక్‌ఫాస్ట్, 2 మీల్స్ మౌల్లింకు డబ్బులు చెల్లిస్తే ఇస్తాడు.

42) డ్రైఫ్రూట్స్ లాంటివి తీసుకొని వెళ్ళండి.

43) హజ్ కంటే రెండు రోజుల ముందే ట్రైన్ టికెట్ బ్రేస్‌లెట్ ఇస్తారు. చేతికి కట్టుకోండి.

44) గ్రీన్‌లో వసతి కోసం 35 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. కాని 25 వేల మందికి మాత్రమే వసతి కల్పించడానికి అవకాశం వుంది. హరంకు 1000 మీటర్ల పరిధిలోనే ఈ ఏడాది వసతి కల్పిస్తున్నారు. ఈ 25 వేల మందిని మళ్ళీ డ్రా ద్వారా ఎంపిక చేసి గ్రీన్ క్యాటగిరి కేటాయిస్తారు.

45) ప్రతి బిల్డింగ్‌లో భోజనసదుపాయం కల్పించడానికి సెంట్రల్ హజ్ కమిటీ ప్రయత్నాలు చేస్తోంది.

46) హాజీలకు హెల్త్ కార్డు ప్రత్యేకంగా పంపించనున్నారు.

**- డా.ఫజల్**

# తెలుసుకోవాల్సిన అరబీ పదాలు

హబిబి, గల్బి, క్షాత్రా ప్రియమైన అనే దానికి వర్తిస్తుంది. చిన్న లేక పెద్దవారి పేరు తెలియనప్పుడు.. వారిని ఎలా పిలవాలి అనేది మనకు అర్థం కాదు.. వారిని పిలువాలంటె (హమ్మాద్) అంటె చాలు.

అరబ్ టు తెలుగు..

| | |
|---|---|
| మూదిర్ | ఓనర్ (యాజమాని) |
| షేక్ | రాజు |
| సక్కిన్ | కత్తి |
| మొఇన్ | వంట పాత్రలు |
| ఇసార్ | ఎడమ వైపు |
| ఇమెన్ | కుడి వైపు |
| సిదా | సిద్దానె.. ఇగా |
| వరా | వెనుకకు |
| రిజ్జా | తిరిగిరా |
| దవ్వార్(దువ్వర్) | రింగురోడ్డు |
| జిద్దామ్(గుద్దామ్) | ముందు |
| మిన్ని | ఇక్కడ |
| మిన్నాక్ | అక్కడ |
| కెఫ్ | ఎలా |
| వెన్ | ఎక్కడ |
| లెష్ | ఎందుకు |
| రో | వెల్లు |
| తాల్ | ఇటు రా |
| మీన్(మీను) | ఎవరు |
| జిస్సర్(కుబ్బిర్) | బ్రిడ్జ్ |
| వగ్గఫ్ | పక్కకు అపు |
| ఇర్కబ్ | ఎక్కు |
| నజ్జల్ | దీగు |
| ఎగ్లిస్ గెద్(గెది) | కుర్చొ |
| ఇషారా | సిగ్నల్ |
| రెడర్ | కెమెరా |
| తరిక్ | రోడ్డు |
| సయ్యారా | వాహనము(బండి) |
| ముకలఫా | జరిమానా (ఫైన్) |
| మక్తబ్ | అఫీస్ |
| మత్బా | కిచెన్ |
| హమ్మామ్ | బాత్రుమ్ |
| ఫోగ్(క్) | పైన |
| తహద్(తహెద్) | క్రింద |
| దఖల్ | లోపల |
| బర్రా | బయట |
| మతార్ | వర్షం |
| హార్ | ఎండ,వేడి |
| బరిత్ | చాలి, చల్లగా |
| ముప్తా | తలాపుచేవి |
| సకల్ | చాలు |
| బాప్ | తలుపు |
| బత్తల్ | తియ్యు |
| సబర్ | అగుము |
| కల్లి | ఉండు |
| తఖిర్ | లేట్ |
| మాఫి(లా) | లేదు |
| ఫి.. | ఉంది |
| చద్దప్(కద్దాఫ్) | అబద్దం |
| చమ్(కమ్) | ఎంతా |
| అకిత్(వల్లా) | నిజంగా |
| జెన్ | మంచిది |
| కబిర్ | పెద్ద |
| సహిర్ | చిన్న |
| వజిత్ | ఎక్కువ |
| స్వాయా | కొంచెము |
| సువయ్ | మెల్లిగా |
| సురా | త్వరగా |

# ఖుర్బానీ నియమాలు

హజ్‌లో ఖుర్బానీ చేయడం వాజిబ్. తప్పనిసరి. ఖుర్బానీ పశువులోని ప్రతి వెంట్రుకకు పుణ్యం లభిస్తుంది. దివ్యఖుర్‌ఆన్‌లో 'ముస్లిములారా! మీరు ఖుర్బానీ చేసే జంతువు రక్త మాంసాలు ఏవీ దేవునికి చేరవు. కేవలం మీ చిత్తశుద్ధి, తఖ్వా (దైవభీతి) మాత్రమే దేవునికి చేరుతాయి.

దైవప్రవక్త(స) ఖుర్బానీ చేయాలని గట్టిగా తాకీదు చేశారు. కాబట్టి ఖుర్బానీ తప్పని సరిగా (వాజిబ్) చేయవల్సిందే.

సౌదీ ప్రభుత్వం అనుమతి పొందిన వారికే ఖుర్బానీ డబ్బులు చెల్లించాలి. మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తే మీరు మోసపోయినట్లే.

మీ దగ్గర ఖుర్బానీ డబ్బులు అడిగిన వారికి సౌదీ ప్రభుత్వం నుంచి అనుమతి పొందినట్లు ఆధారాలు చూపమని అడగండి. సౌదీ ప్రభుత్వ అనుమతి లేదంటే ఖుర్బానీ డబ్బులు అడిగే వ్యక్తి మోసగాడని అర్థం. అలాంటి వ్యక్తికి, సంస్థకు, డబ్బులిస్తే హజ్ విధుల్లో తప్పనిసరి అయిన మీ ఖుర్బానీ పూర్తి కాదు.

షైతాన్‌పై ఏడు కంకర రాళ్ళు వేసిన తరువాత ఖుర్బానీ చేయాలి. ఆ తరువాత తల వెంట్రుకలు తీసివేయాలి. అయితే మీ చేతుల మీదుగా ఖుర్బానీ చేయాలనుకుంటే ఈ జాగ్రత్తలు పాటించండి.

మేక, గొర్రె, దుంబా, ఆవు, గేదె, ఒంటె ఈ రకాల పశువుల పెంటి, పోతుల ఖుర్బానీ ధర్మ సమ్మతం. ఇది కాక మరే జంతువు ఖుర్బానీ ధర్మసమ్మతం కాదు. జింక, దుప్పి, యనబోతు లేదా దున్నలాంటి అడవి జంతువుల ఖుర్బానీ చెల్లదు. వాటిని పెంచి పెద్దవాటిగా చేసినాసరే.

పై ఆరు రకాల జంతువుల్లో కొన్ని కేవలం ఒకే ఒక వ్యక్తి తరపున ఖుర్బానీ చేయవచ్చు. అవి మేక, గొర్రె, పొట్టేలు. కొన్ని జంతువుల ఖుర్బానీలో ఏడుగురు భాగస్వాములుగా చేరి కలిసి ఖుర్బానీ చేయవచ్చు. అవి ఆవు, గేదె, ఒంటె. జిబహ్ చేసిన తరువాత మాంసాన్ని ముక్కలుగా కోసి ఏడు సమభాగాలుగా తూచి పంచుకోవాలి. అయితే ఒకే ఇంటివారు ఏడుగురు కలిసి ఒక జంతువును ఖుర్బానీ ఇస్తే ఆ అవసరం ఉండదు. కాని ఇతర భాగస్వాములు మాత్రం సమానంగా తూచి మాత్రమే పంచుకోవలసి ఉంటుంది. అయితే ఆ భాగస్వాముల్లో ఒకడు ఆ మాంసంలోని ఓ ప్రత్యేకమైన ముక్కను తీసుకోదలిస్తే దానికి సరిపడ మాంసం తన భాగంలో తగ్గించుకోవలసి ఉంటుంది. ఏడుగురు కలిసి ఖుర్బానీ ఇచ్చే జంతువులో కేవలం నలుగురు అయిదుగురే కలిస్తే అలా కూడా ఖుర్బానీ చేయవచ్చు. వారు సమానంగా ఎవరి భాగం వారు తీసుకుంటారు.

### ఖుర్బానీ జంతువుల వయస్సు

ఆవు గేదెల వయస్సు రెండేళ్ళకు తగ్గకుండా, ఒంటె వయస్సు అయిదేళ్ళకు తగ్గకుండా ఉండాలి. ఇక దుంబా, ఒంటె, మేక, గొర్రెల వయసు ఒక సంవత్సరానికి తగ్గకూడదు. అయితే దుంబా గాని పొట్టేలుగాని వయసులో ఒక సంవత్సరం

తక్కువగా వున్నా చూపరులకు అది సంవత్సరం వయస్సుదై ఉంటుందనేటంత పెద్దగా కనబడాలి. మేక, మేకపోతు మాత్రం ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సుదై ఉండకూడదు. (దుర్రె ముఖ్తార్)

ఖుర్బానీ జంతువు ఎలా ఉండాలి?

దైవప్రవక్త(స) ప్రవచనం ప్రకారం, ఖుర్బానీ చేసే జంతువు చూడ్డానికి ఆరోగ్యంగా ఎలాంటి లోపం లేనిదై ఉండాలి. గ్రుడ్డిది, చెవులు కోసినది, కుంటిది, తోక తెగిపోయినది, కొమ్ములు విరిగిపోయినది అయివుండకూడదు. కుంటిది అంటే అది మూడు కాళ్ళతో నడిచేదని అర్థం. ఒక కాలు భూమ్మీద ఆని గాని నడువదు. ఆనించినా ఆ కాలిపై భారం వేసి నడువదు అని భావం. అలాంటి జంతువు ఖుర్బానీ సరైంది కాదు.

చెవులుగాని, పళ్ళుగాని అసలే లేని జంతువయితే కొన్ని పల్లు వున్నా లేక ఓ చెవి కొద్దిగా అంటే మూడో వంతు కంటే తక్కువగా తెగివున్నా ఆ జంతువు ఖుర్బానీ చేయవచ్చు.

సమూలంగా విరిగిపోయిన కొమ్ము గల జంతువు ఖుర్బానీకి పనికిరాదు. కొంచెం విరిగిపోయిన లేదా పుట్టుకతోనే కొమ్ములు లేని జంతువు ఖుర్బానీ సరైనదే.

చాలా బలహీనంగా ఉండి బాగా బక్క చిక్కిన జంతువును ఖుర్బానీ చేయకూడదు. బలహీనమైనది, బక్కచిక్కినది అని అంటే ఎలాంటి మాంసపు కండ లేకుండా కేవలం చర్మం, ఎముకల గూడుగా మిగిలిన జంతువు అని అర్థం.

ఖుర్బానీ కోసమని కొన్న జంతువుకు ఆ తరువాత ఏదైనా లోపం ఏర్పడితే ఖుర్బానీ చేసే వ్యక్తి గనుక ఆర్థికంగా స్తోమత వున్నవాడయితే మరో జంతువును కొని ఖుర్బానీ చేయాలి. స్తోమత అంతగా లేనివాడయితే ఆ జంతువునే ఖుర్బానీ చేయవచ్చు.

ఖుర్బానీ చేసిన తరువాత జంతువు పొట్ట నుండి పిండం బయల్పడితే ఆ ఖుర్బానీ నెరవేరుతుంది. అయితే ఆ పిండానికి రూపం వచ్చి ఉంటే మాత్రం దాన్ని కూడా జిబహ్ చేయాలి. ఖుర్బానీకి ముందు జంతువు సూడిది అని తెలిసినా ఖుర్బానీ చేయవచ్చు.

## ఖుర్బానీ చేసే విధానం

**జంతువు ముఖం ఖిబ్లా వైపు ఉండేటట్లు క్రింద పడేయాలి. ఆ తరువాత ఈ దుఆ పఠించాలి.**

''ఇన్నీ వజ్జహ్తు వజ్హియ లిల్లజీ ఫతరస్సమావాతి వల్ అర్జ హనీఫన్ వమా అన మినల్ ముష్రికీన్. ఇన్నస్సలాతి వనుసుకీ వ వహ్యాయ వమమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. లాషరీక లహు వ బిజాలిక ఉమిర్తు వ అన మినల్ ముస్లిమీన్, అల్లాహుమ్మ మిన్కవలక్.''

(అర్థం:నేను అన్నివైపుల నుంచి విముఖుణ్ణయి భూమ్యాకాశాలను సృష్టించిన అల్లాహ్ వైపునకే ముఖాన్ని మరల్చుతున్నాను. నేను ఆయనకు సహవర్తులుగా నిలబెట్టేవారిలో లేను. నా నమాజు, సమస్త లోకాల ప్రభువు అయిన అల్లాహ్ కోసమే అంకితం. దేవా! నీ ప్రసన్నత కోసం మేము సమర్పించేదంతా నీవు ప్రసాదించిందే. నీ కోసమే త్యజిస్తున్నాం.)

ఈ దుఆ పఠించి 'బిస్మిల్లాహి అల్లాహు అక్బర్' అంటూ పదునైన కత్తితో మెడ తెగేటట్లు జిబహ్ చేయాలి. అయితే కేవలం నామమాత్రంగా కత్తి కదిపితే సరిపోదు. పూర్తిగా జిబహ్ చేయాలి. ఆ

తరువాత ఈ దుఆ పఠించాలి :

"అల్లాహుమ్మ తకబ్బల్ మిన్నీ కమా తకబ్బల్త మిన్ హబీబిక ముహమ్మదిన్ వ ఖలీలిక ఇబ్రాహీమ అలైహిమస్సలాతు వస్సలాం."

ఓ అల్లాహ్! దీన్ని నా తరఫున స్వీకరించు. ఎలాగయితే నీవు నీ హబీబ్ (ప్రీతిపాత్రులు) హజ్రత్ ముహమ్మద్(స), నీ ఖలీల్(మిత్రుడు) ఇబ్రాహీం (అస) తరపున స్వీకరించావో.

ఈ దుఆను నోటితో తప్పకుండా చదవాలని లేదు. ఎవరికైనా ఈ దుఆ కంఠోపాఠంగా రాకపోతే 'నేను ఖుర్బానీ చేస్తున్నాను' అనే సంకల్పం చేసుకొని బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని జిబహ్ చేస్తే చాలు. (రద్దుల్ ముహ్తార్, సంపుటం- 5, పేజీ 32)

ఖుర్బానీ ఇవ్వదలిచినవాడు తన చేతుల మీదుగా జిబహ్ చేస్తే మంచిది. అయితే ఒకరి తరపున ఎవరైనా జిబహ్ చేస్తే ఆ ఖుర్బానీ ఇచ్చేవాని పేరును ఫలానా వారి కుమారుడు ఫలానా వారి తరపున ఖుర్బానీ ఇస్తున్నానని పలకాలి. అదే పెద్ద జంతువులోని భాగస్వాములైతే వారి పేర్లు వారి తండ్రి పేర్లతో సహా ఉచ్చరిస్తూ ఇది వారి తరపున స్వీకరించు అని పలకాలి.

ఖుర్బానీ మాంసాన్ని మూడింట ఒకవంతు పేదసాదల్లో పంచిపెట్టాలి. మిగిలింది తాను, తన పొరుగువారు, బంధుమిత్రులు నిరుపేదల్లో పంచాలి. ఎవరికి పంచకుండా తామొక్కరే వాడినా వాడవచ్చు. అయితే ఇలా చేయడం ఖుర్బానీ విధానానికి వ్యతిరేకం.

ఖుర్బానీ మాంసాన్ని ముస్లిమేతరులకు కూడా పంచిపెట్టవచ్చు. మీ పొరుగున అలాంటి వారు ఎవరైనా ఉంటే తప్పకుండా వారింటికి మాంసాన్ని పంపించాలి. అయితే కూలి క్రింద మాంసాన్ని ఇవ్వకూడదు.

**చనిపోయినవారి తరఫున ఖుర్బానీ చేయడం**

మృతుని పేర ఖుర్బానీ రెండు విధాలుగా చేయవచ్చు.

అతడు మరణించేటప్పుడు ఖుర్బానీ చేయమని చెప్పి మరణించడం. ఇలాంటి సందర్భంలో ఖుర్బానీ మాంసం మొత్తాన్ని పేదలకు పంచివేయాల్సి ఉంటుంది.

మృతుడు మరణ శాసనం చేయకుండా మరణించడం. ఇలా తల్లిదండ్రుల తరఫున, మరొకరి తరఫున తన ఇష్టంతో ఖుర్బానీ చేయవచ్చు. ఆ ఖుర్బానీ మాంసాన్ని తాను తినవచ్చు. ఇతరులకు పంచిపెట్టనూ వచ్చు. ఇది ధర్మసమ్మతమైన విషయమే. అయితే ఓ వ్యక్తి లోగడ తన ఖుర్బానీ చేసినవాడై ఉంటేనే మృతుని తరపున ఖుర్బానీ చేయాల్సి ఉంటుంది.

**ఖుర్బానీ చర్మం**

ఖుర్బానీ చర్మం రెండు విధాలుగా ఉపయోగించవచ్చు. దాన్ని అమ్మకుండా ఉన్నంత వరకు ఖుర్బానీ చేసినవాడు దాన్ని ఉపయోగించవచ్చు. లేక ఇతరులకు ఇవ్వవచ్చు. ఉపయోగించడం అంటే దాన్ని జానిమాజ్‌గానో లేక నీటి తిత్తిగానో లేక చెప్పుల కోసమో వాడుకోవచ్చు.

దాన్ని అమ్మివేస్తే మాత్రం దాని ధర మొత్తం దానం చేయాలి.

**జిబహ్ చేసే విధానం**

జిబహ్ చేయవలసిన జంతువును ఖిబ్లా (కాబా గృహం (పడమర) వైపు ముఖం ఉండేటట్లు

పడేయాలి. ఆ తరువాత పదునైన కత్తితో 'బిస్మిల్లాహి అల్లాహు అక్బర్' అంటూ జిబహ్ చేయాలి (మెడను కోయాలి).

జంతువు మెడలో ఇరుప్రక్కల వుండే రెండు రక్తనాళాలు బృహద్ధమనులు, ఆహార నాళం, శ్వాసనాళం ఈ నాలుగూ తప్పనిసరిగా తెగాలి. వీటిలో కనీసం మూడైనా తెగిపోవడం చాలా అవసరం. కేవలం రెండే తెగిపోతే అది ముర్దార్ అయిపోతుంది.

ఖుర్బానీ చేసేవారిలో కొందరు పశువు మెడపై కేవలం కత్తి పెట్టి ఇతరులు దాన్ని జిబహ్ చేయమని ప్రక్కకు తప్పుకుంటారు. అలాకాకుండా పూర్తిగా పశువు మెడ తెగే వరకు జిబహ్ చేయాలి.

3. ఎవరైనా జిబహ్ చేసేటప్పుడు కావాలని 'బిస్మిల్లాహి అల్లాహు అక్బర్' అని పలకపోతే ఆ జంతువు హరాం (ముర్దార్)అవుతుంది. అయితే పలికే తలంపుతో వెళ్ళి జిబహ్ చేసేటప్పుడు దాన్ని మరిచిపోయి ఉచ్చరించకపోతే ఆ జంతువు హరాం కాదు.

4. పదును లేని మొండి కత్తితో జిబహ్ చేయడం మక్రూహ్ .

5. జంతువు ప్రాణం పూర్తిగా పోయేటంత వరకు దాని చర్మాన్ని వదలడంగాని, దాని తలను మొండెం నుంచి వేరు చేయడం గాని చేయకూడదు. ప్రాణం పోయేంత వరకు దాన్ని అలానే పడి ఉండేటట్లు వదిలేయాలి.

6. జిబహ్ చేయడంలో తల పూర్తిగా మొండెం నుండి వేరైపోతే అది ముర్దార్ కాదు. కాని అలా జరగకుండా జాగ్రత్తపడాలి.

7. ముస్లిమేతరులు చేసిన జిబహ్ హరామ్(నిషిద్ధం). ఆ మాంసాన్ని కొనడం కూడా హరామ్. ముస్లిములైన స్త్రీలు లేక పురుషులు ఎవరు జిబహ్ చేసినా అది ధర్మసమ్మతమైనదే (జాయిజ్). కసాయివారు, మాంసాన్ని అమ్మేవారు జిబహ్ చేసేటప్పుడు 'బిస్మిల్లాహి అల్లాహుఅక్బర్' అని ఉచ్చరించకపోతే ఆ మాంసం కూడా హరామ్ అవుతుంది.

***పేదల్ని ఆదుకోవాలి***

***దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా వ్యాఖ్యానించారు. నిరుపేదలు, వితంతువుల్ని అక్కున చేర్చుకొని వారిని ఆదుకోవడం జిహాద్‌తో సమానం. (సహీ బుఖారీ)***

***దైవప్రవక్త ముహమ్మద్(స) ఇలా వ్యాఖ్యానించారు. ఎవరైతే అక్రమంగా పరులు భూమిని ఆక్రమించుకుంటే అతనికి ఏడు భూములకు సంబంధించిన తాడు అల్లా అతని మెడలో వేస్తాడు. అతని ఫర్జ్ ఇబాదత్ నఫిల్‌లా మారిపోతుంది. (తిబ్‌రాని)***

***ప్రపంచంలో 10 మంది సహాబీలకు జనత్ శుభవార్త లభించింది. హజరత్ అబుబకర్ (ర), హజరత్ ఉమర్(ర), హజరత్ ఉస్మాన్(ర), హజరత్ అలీ (ర), హజరత్ జుబేర్(ర), హజరత్ తల్హా(ర), హజరత్ అబ్దుల్ రహమానన్ బిన్ అవుఫ్(ర), అబూ ఉబేదా బిన్ జర్హా(ర), సాద్‌బిన్ అబి వఖాస్(ర), సయీద్ బిన్ జైద్(ర),***

# ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్

## విజయవాడ

### అర్హతగల మైనార్టీ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సివిల్ సర్వీస్ పరీక్షలకు ఉచిత శిక్షణా కార్యక్రమం

**ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఉచిత శిక్షణా కార్యక్రమాలు**

1) యుపిఎస్‌సి సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్
2) బ్యాంక్ ప్రొబిషనరీ ఆఫీసర్స్, ఇన్సూరెన్స్ ఆఫీసర్స్ పోటీ పరీక్షలకు, రీజనల్ రూరల్ బ్యాంక్ పరీక్షలు, బ్యాంక్ క్లర్క్, స్టాఫ్ సెలక్షన్ పోటీ పరీక్షలకు
3) గ్రూప్ 1
4) గ్రూప్ 2
5) గ్రూప్ 3
6) ఇతర ప్రభుత్వ పోటీ పరీక్షలకు

**దరఖాస్తు చేసుకునే వారి అర్హతలు**

1) అభ్యర్థి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై మైనార్టీ అభ్యర్థి అయి వుండాలి.
2) విద్యార్హతలు, వయస్సు ఆయా పరీక్షలకు సంబంధించి వెలువడే నోటిఫికేషన్ ప్రకారం వుండాలి.
3) వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంత వాసులకైతే 1,50,000/-, పట్టణ ప్రాంతవాసులకైతే 2,00,000/-
4) దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ఇటు వంటి ఇతర ప్రభుత్వ స్కీంల నుంచి లబ్ది పొంది వుండరాదు

**జత చేయవల్సిన సర్టిఫికెట్లు**

1) అర్హత గల అభ్యర్థి నిర్ణీత నమూనాలో వున్న దరఖాస్తును డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఎపిఎస్ఎంఎఫ్‌సి.కామ్ వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో భర్తీ చేయాలి.
2) దరఖాస్తుతో పాటు జతచేసే స్కాన్ కాపీలు 50కెబి నుంచి 150 కెబి సైజ్ వుండాలి. జిరాక్స్ కాపీలపై అభ్యర్థి సంతకం చేయాలి.
3) ఎస్ఎస్‌సి సర్టిఫికెట్
4) ఆధార్‌కార్డు
5) తెల్లరేషన్ కార్డు వుంటే ఫొటోస్టాట్ కాపీ జత చేయాలి
6) ఇన్‌కం సర్టిఫికెట్ (వైట్ రేషన్ కార్డు వుంటే అవసరం లేదు)
7) ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, మార్కుల మెమోలు, విద్యార్హతల సర్టిఫికెట్లు
8) దరఖాస్తు దారుడి పాస్‌పోర్ట్ సైజ్ పొటో (జెపెగ్ ఫార్మెట్ 50 కెబి సైజ్)